



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 162 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు సోమవారం 16 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :162 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE MON 16 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ఏఐ నాయకత్వానికి అవసరమైన వనరులన్నీ భారత్ వద్ద ఉన్నాయి

- ఏఐలో భారత్ పూర్తిస్థాయి లీడర్‌గా ఎదుగుతుందన్న శామ్ ఆల్ట్‌మన్
- చాట్‌జీపీటీకి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ భారత్
- భారత్‌లో వారానికి 10 కోట్ల యాక్టివ్ యూజర్లు ఉంటున్నారని వెల్లడి
- భారత్‌లో కార్యకలాపాలను మరింత విస్తరిస్తామని ప్రకటన
- ప్రభుత్వంతో కొత్త భాగస్వామ్యాలు కుదుర్చుకునే సూచనలు



మిగతా 2లో

## బంగ్లాదేశ్‌లో ఎన్నికలు పూర్తి... మహ్మద్ యూనస్ పరిస్థితేంటి?

- 2024లో కూలిపోయిన 2024లో షేక్ హసీనా ప్రభుత్వం
- తాత్కాలిక పాలకుడిగా కొనసాగిన మహ్మద్ యూనస్
- బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం కొత్త ప్రభుత్వ ఏర్పాటు.. ప్రధానిగా తారిక్ రహ్మాన్
- ముహమ్మద్ యూనస్‌కు రాష్ట్రపతి పదవి దక్కవచ్చంటూ ఊహాగానాలు
- రాజకీయ పదవులపై తనకు ఆసక్తి లేదని స్పష్టం చేసిన యూనస్



మిగతా 2లో

## మా డబ్బు, గిఫ్ట్‌లు మాకివ్వండి:

### ఇంటింటికి వెళ్లి అడుగుతున్న ఓడిపోయిన అభ్యర్థులు

- ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు బహుమతులు ఇచ్చిన అభ్యర్థులు
- మూడుచింతలపల్లి, మంచిర్యాల, భువనగిరిలో బహుమతులు వెనక్కి అడుగుతున్న అభ్యర్థులు
- ఇంటింటికి తిరిగి వసూలు చేసే ప్రయత్నం



మిగతా 2లో

## కోవా బన్ వ్యాపారి వలీకి అండగా ఉంటాం

### మంత్రి నారా లోకేశ్ భరోసా

- మేడారం జాతరలో కర్నూలు చిరు వ్యాపారికి వేధింపులు
- 'ఫుడ్ జిహాద్' ఆరోపణలతో వేధింపులకు పాల్పడిన యూట్యూబర్లు
- ఘటనపై తీవ్రంగా స్పందించిన మంత్రి నారా లోకేశ్
- బాధితుడు వలీకి క్షమాపణ చెబుతూ ట్వీట్
- త్వరలోనే వలీని కలుస్తానని, కోవా బన్ తింటానని హామీ



పెన్ పవర్ డెస్క్:తెలంగాణలోని మేడారం జాతరలో కర్నూలుకు చెందిన ఓ చిరు వ్యాపారి వేధింపులకు గురికావడం పట్ల ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, బాధితుడైన వలికి బహిరంగంగా క్షమాపణ చెప్పారు. వివరాల్లోకి వెళితే, కర్నూలు జిల్లాకు చెందిన వలీ అనే చిరు వ్యాపారి మేడారం జాతరలో కోవా బన్ అమ్ముకుంటున్నాడు. ఈ క్రమంలో కొందరు యూట్యూబర్లు అతడిని అడ్డుకుని,

- మిగతా 2లో...

# నేడు ఏపీలో బిల్ గేట్స్ పర్యటన

- సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌తో కీలక అంశాలపై గేట్స్ చర్చలు
- విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో సహకారంపై ప్రధానంగా దృష్టి
- ఆర్‌టీజీఎస్ కేంద్రం, ఉండవల్లి పొలాలను సందర్శించనున్న బిల్ గేట్స్
- గేట్స్ ఫౌండేషన్ సహకారంతో సంజీవని ప్రాజెక్టును విస్తరించనున్న ప్రభుత్వం



పెన్ పవర్ డెస్క్:మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపక అధినేత బిల్ గేట్స్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కీలక రంగాల్లో భాగస్వామ్యంపై చర్చించేందుకు ఆయన తన బృందంతో కలిసి ఏపీకి వస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌లతో సమావేశమవుతారు. ఆదివారం అందిన సమాచారం ప్రకారం, సోమవారం ఉదయం 10 గంటలకు బిల్ గేట్స్ సచివాలయానికి చేరుకుంటారు. ముందుగా రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించి, పాలనలో సాంకేతికత వినియోగాన్ని పరిశీలిస్తారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర మంత్రులు, అధికారులతో బిల్ గేట్స్ బృందం సమావేశమవుతుంది. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఇప్పటికే అమలవుతున్న ప్రాజెక్టులను మరింతగా విస్తరించడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చిస్తారు.'స్వర్ణాంధ్ర విజన్-2047' లక్ష్యాల సాధనకు చేపట్టిన సంస్కరణలు, ప్రజారోగ్యం, వ్యవసాయం, విద్య, మెడ్‌టెక్, సంజీవని వంటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు బిల్ గేట్స్‌కు ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ముఖ్యంగా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో నడుస్తున్న 'సంజీవని' ప్రాజెక్టు పనితీరును ప్రభుత్వం ఆయనకు ప్రత్యేకంగా వివరించనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.సమావేశాల అనంతరం, బిల్ గేట్స్ బృందం అమరావతిలోని ఉండవల్లి సమీపంలో ఉన్న ఓ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తుంది. అక్కడ డ్రోన్లు, ఏఐ టెక్నాలజీ సహాయంతో చేపడుతున్న ఆధునిక వ్యవసాయ పద్ధతులను పరిశీలించనుంది.



## జనసేనకు భారీ విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్

- శివరాత్రి పర్వదినాన జనసేనకు శుభారంభం
- పార్టీకి రూ.2 కోట్ల విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్
- పార్టీ కోసం శ్రమించే వారే తమకు ముఖ్యమని ప్రకటన

పెన్ పవర్ డెస్క్:శివరాత్రి పండుగ రోజు జనసేన పార్టీకి మరో శుభారంభం అయింది. పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్వయంగా తొలి సభ్యత్వం తీసుకుని పార్టీకి రూ.2 కోట్ల విరాళం ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం

- మిగతా 2లో...



## బంగ్లా నూతన ప్రధాని ప్రమాణ స్వీకారానికి భారత్ ప్రతినిధిగా స్పీకర్ ఓం బిర్లా

- ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బీఎన్‌పీ
- నూతన ప్రభుత్వాన్ని స్వాగతిస్తూ భారత విదేశాంగ శాఖ ప్రకటన
- ఫిబ్రవరి 17న ఢాకాలో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమం
- దాదాపు 35 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌కు పురుష ప్రధాని రాక

పెన్ పవర్ డెస్క్:బంగ్లాదేశ్‌లో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత ప్రభుత్వం తరఫున లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 17న రాజధాని ఢాకాలో జరగనున్నట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇటీవల జరిగిన బంగ్లాదేశ్ పార్లమెంటరీ ఎన్నికల్లో తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని

మిగతా 2లో

### తెలుగు రాష్ట్రాల్లో శివ నామస్మరణతో

## హోరెత్తుతున్న శైవ క్షేత్రాలు


### మహాశివరాత్రి

### భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు

### తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని శైవక్షేత్రాలు 'ఓం నమః శివాయ' నామస్మరణతో మార్మోగుతున్నాయి. ఆదివారం (ఫిబ్రవరి 15) తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తడంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తోంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం, వేములవాడ, కాళేశ్వరం, కోటిపల్లి సహా అన్ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పవిత్ర నదుల్లో స్నానాలు ఆచరించిన భక్తులు,

- మిగతా 2లో...



## రైతులకు పూర్తి రక్షణ... రాహుల్ గాంధీ తప్పుదోవపట్టిస్తున్నాడు



- యూఎస్, ఈయూ వాణిజ్య ఒప్పందాలపై కాంగ్రెస్ ఆరోపణలు
- ఖండించిన అమిత్ షా
- రైతు, పాడి, మత్స్య రంగాలకు పూర్తి రక్షణ కల్పించామని వెల్లడి
- యూపీఏ, ఎన్డీయే వ్యవసాయ బడ్జెట్లను పోల్చిన హోంమంత్రి
- విషయంపై చర్చకు రావాలంటూ రాహుల్ గాంధీకి బహిరంగ సవాల్

పెన్ పవర్ డెస్క్:అమెరికా, యూరోపియన్ యూనియన్‌లతో భారత్ ఇటీవల కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాల వల్ల దేశంలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందంటూ కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా ఖండించారు. రైతుల విషయంలో కాంగ్రెస్, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ అబద్ధాలు ప్రచారం చేస్తూ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రతి ఒప్పందంలోనూ వ్యవసాయం, పాడి, మత్స్య రంగాల ప్రయోజనాలకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం గాంధీనగర్‌లో దేశంలోనే తొలి సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థను

- మిగతా 2లో...



## అమెరికాతో ట్రేడ్ డీల్:

### ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ 5 ప్రశ్నలు

- అమెరికా వాణిజ్య ఒప్పందంపై మోదీ సర్కార్‌పై రాహుల్ దాడి
- ప్రధాని మోదీకి 5 సూటి ప్రశ్నలు సంధించిన రాహుల్
- ఈ ఒప్పందం రైతులకు ద్రోహం చేయడమేనని ఆరోపణ
- జీఎం పంటలు, సోయా, పాల రంగాలపై ప్రభావంపై ఆందోళన
- భారత వ్యవసాయంపై అమెరికా పట్టు సాధిస్తుందని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, మోదీ ప్రభుత్వంపై తన దాడిని మరింత తీవ్రతరం చేశారు. ఈ ఒప్పందం భారత రైతులకు చేసిన ద్రోహమని ఆరోపిస్తూ,

- మిగతా 2లో...



### 'వికసిత్ భారత్' నిర్మాణానికి

## ఏపీ బడ్జెట్ పునాది

పెన్ పవర్ డెస్క్: ఏపీ బడ్జెట్ ప్రగతిశీల బడ్జెట్ అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులతో ఆయన ఆడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. భవిష్యత్ కార్యాచరణపై అధికార ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లను సమ్మిళితం చేస్తూ ప్రజలకు వివరించాలని సూచించారు."శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్.. రాష్ట్రాభివృద్ధికి ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్.

- మిగతా 2లో...




# జగన్ డెసిషన్ బూమరాంగ్ అవుతోందా ?

ఏపీ మాజీ సీఎం వైసీపీ అధినేత జగన్ ఒక నిర్ణయం తీసుకున్నారు అంటే వెనక్కి వెళ్ళారు అని అంటారు. మరి ఆ సంగతి పక్కన పెడితే అసెంబ్లీకి జగన్ ఆయన ఎమ్మెల్యేలు హాజరయ్యే విషయంలో మాత్రం పట్టుదలగానే ఉన్నారని అంటున్నారు. తమకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వెళ్తామని వైసీపీ అధినేత అంటున్నారు. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ అలా లేవని అధికార పక్షం చెబుతోంది. దానికి ఎన్నో ఉదాహరణలు కూడా చూపిస్తోంది. అయితే దీని మీద న్యాయ పోరాటం చేస్తున్నామని వైసీపీ అంటోంది. ఈలోగా ఇరవై నెలలు గడచిపోయాయి. అంటే మూడవ వంతు అన్న మాట.

**ప్రజలు కోరుకునేది అదే :**

నిజానికి ఎమ్మెల్యేగా గెలిచిన వారు అసెంబ్లీకి తప్పనిసరిగా వెళ్లాల్సి ఉంటుంది. వారిని గెలిపించేది ప్రజలు ఎమ్మెల్యేగానే. వారు మంత్రి అవుతారా లేక ముఖ్యమంత్రి అవుతారా లేదా ప్రతిపక్ష నేత అవుతారా అన్నది ప్రజలు ఎవరూ ఆలోచించి ఓటేయరు. ఒక వేళ వారు కీలక స్థానాలలోకి వెళ్ళినా వారు ఆ ప్రాంతానికి ఎమ్మెల్యేగానే ఉంటారు. హోదా వల్ల వారికి అదనంగా ప్రయోజనం చేకూరే అవకాశం ఉండొచ్చు కానీ బేసికల్ గా అయితే తమ ఎమ్మెల్యే నియోజకవర్గం సమస్యల గురించి అసెంబ్లీలో ప్రస్తావిస్తారని ఓటేస్తారని వారు ఆశిస్తారు. మరి ఎమ్మెల్యేగా గెలిచిన వారు సభకు వెళ్లకపోతే ప్రజా తీర్పునకు మూల నిర్వచనానికీ కూడా విఘాతం కలుగుతుందని మేధావులు అంటున్నారు.

**అసెంబ్లీకి దూరం ఎందుకు :**

వైసీపీ విషయానికి వస్తే తమకు అసెంబ్లీలో మాట్లాడటానికి మైక్ ఇవ్వరని అంటోంది. సభకు వస్తే తాము తప్పకుండా అవకాశం ఇస్తామని స్పీకర్ చెబుతూ వస్తున్నారు. మరి అది ఏమిటో తెలియాలీ అంటే తప్పకుండా వైసీపీ ఎమ్మెల్యేలు సభకు వెళ్లాల్సి ఉంటుంది. కానీ వైసీపీ మాత్రం హాజరు కావడం లేదు. జగన్ వరకూ చూసుకుంటే ఆయన వెళ్లకపోయినా తన ఎమ్మెల్యేలను అయినా సభకు పంపించాల్సి ఉంది అని అంటున్నారు. ఇరవై నెలల కూటమి పాలనలో ఎన్నో ప్రజా సమస్యల మీద విపక్షంగా వైసీపీ ప్రశ్నించాల్సి ఉంది. అలా అసెంబ్లీ నుంచి ప్రశ్నిస్తే దానికి వచ్చే మైలేజ్ కానీ జనాల నుంచి వచ్చే స్పందన కానీ వేరు అని అంటున్నారు.

**అవమానాలు తప్పవా :**

ఇక వైసీపీ ఎమ్మెల్యేలు సభకు వస్తే అవమానిస్తారు అన్నది కూడా ఉంది. అలా అవమానిస్తే వాటిని ఫేస్ చేసేందుకు కూడా సిద్ధంగా ఉండాలని అంటున్నారు అపుడే జనంలో సానుభూతి అయినా పెరుగుతుంది అని అంటున్నారు. గతంలో చంద్రబాబుని వైసీపీ వారు నిండు అసెంబ్లీలో చేసిన కామెంట్స్ వల్లనే ఆయన సభకు ఇంకా రెండేళ్ళు సమయం ఉండగా నమస్కారం పెట్టి బయటకు వెళ్ళారు తిరిగి సీఎం అయ్యారు. అందువల్ల ఈ రోజు అవమానం రేపటి రోజున అధికారం అన్నది ఎన్నో సార్లు రుజువు అయింది. అయినా ప్రజల కోసం అవమానం పడతామని వైసీపీ నిర్ణయించుకుంటే ఆ లెక్కే వేరు అని అంటున్నారు.

**రాంగ్ అవుతోందిగా :**

వైసీపీ సభకు దూరంగా ఉండడం రాంగ్ డెసిషన్ గానే అంటున్నారు. వైసీపీలోనూ దీని మీద అంతర్గతంగా మధనం జరుగుతోంది కానీ ఎవరూ బయటకు ఏమీ అనలేని పరిస్థితి ఉంది అని అంటున్నారు. రాజకీయాలు అన్నవి ప్రజలకు సంబంధించినవి. వాటిని ప్రజా కోణంలో నుంచే చూడాలి. వారి ఆలోచనలనే నాయకులు పరిగణనలోకి తీసుకోవాలి. ఆ విధంగా ఆలోచిస్తే వైసీపీ బంగారం లాంటి బడ్జెట్ సెషన్ అవకాశాలని వదులుకుంటోంది అని అంటున్నారు. ఈ విషయంలో వైసీపీ పునరాలోచన చేస్తే బాగుంటుంది అన్న సూచనలు వెలువడుతున్నాయి. కానీ అలా జరుగుతుందా అంటే ఏమో వేచి చూడాల్సిందే.

# ఏఐ నాయకత్వానికి అవసరమైన వనరులన్నీ భారత్ వద్ద ఉన్నాయి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ఒక పూర్తిస్థాయి లీడర్‌గా ఎదిగే సత్తా ఉందని చాట్‌జీపీటీ సృష్టికర్త 'ఓపెన్ఏఐ' సీఈవో శామ్ ఆల్ట్‌మన్ ప్రశంసించారు. అందుకు అవసరమైన వనరులన్నీ భారత్ వద్ద ఉన్నాయని అన్నారు. భారత్‌లో చాట్‌జీపీటీని వారానికి 10 కోట్ల మంది యాక్టివ్ యూజర్లు ఉపయోగిస్తున్నారని, ఇది తమకు ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ అని ఆయన వెల్లడించారు. ఫిబ్రవరి 16 నుంచి న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభం కానున్న 'గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక మీడియా కథనంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా తర్వాత భారత్‌లోనే తమకు అత్యధిక యూజర్లు ఉన్నారని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక విద్యార్థి యూజర్లు కూడా భారత్ నుంచే ఉన్నారని, శాస్త్రీయ పరిశోధనల కోసం ఉద్దేశించిన 'ప్రిజమ్' అనే ఉచిత టూల్ వినియోగంలో భారత్ ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉందని వివరించారు. వచ్చే వారం తాను భారత్‌లో పర్యటించనున్నట్లు ఆల్ట్‌మన్ తెలిపారు. ఏఐని "భారత్‌లోనే, భారత్‌తోనే, భారత్ కోసమే" అభివృద్ధి చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. గతేడాది ఢిల్లీలో తొలి కార్యాలయాన్ని ప్రారంభించామని, ఈ ఏడాది కార్యకలాపాలను మరింత విస్తరించాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ఏఐ ప్రయోజనాలను అందరికీ అందించేందుకు ప్రభుత్వంతో కొత్త భాగస్వామ్యాలు కుదుర్చుకునే అవకాశాలు ఉన్నాయని ఆయన సూచనప్రాయంగా వెల్లడించారు. అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా ఏఐని క్షేత్రస్థాయికి చేర్చడానికి 'యాక్సెస్, అడాప్షన్, ఏజెన్సీ' అనే త్రిముఖ వ్యూహాన్ని అనుసరిస్తున్నామని తెలిపారు. ఇటీవలే నాలుగు భారతీయ నగరాల్లో 200 మందికి పైగా ఎన్జీవో ప్రతినిధులకు చాట్‌జీపీటీ వినియోగంపై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# బంగ్లాదేశ్‌లో ఎన్నికలు పూర్తి... మహ్మద్ యూనస్ పరిస్థితేంటి?

బంగ్లాదేశ్ రాజకీయాల్లో ఒక కీలక అధ్యాయం ముగిసి, కొత్త శకం ప్రారంభమవుతోంది. 2024లో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత తాత్కాలిక ప్రభుత్వ అధినేతగా దేశాన్ని నడిపించిన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్, ఎన్నికైన ప్రభుత్వానికి అధికారాన్ని బదిలీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఘన విజయం సాధించడంతో, ఆ పార్టీ చైర్మన్ తారిక్ రహ్మాన్ దేశ నూతన ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సుమారు 17 ఏళ్ల పాటు విదేశాల్లో ప్రవాస జీవితం గడిపిన ఆయన, ఇప్పుడు దేశ రాజకీయాల్లోకి పునరాగమనం చేస్తున్నారు.

ఫిబ్రవరి 17న జరగనున్న తారిక్ రహ్మాన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ సహా 13 దేశాల అధినేతలకు ఆహ్వానాలు పంపారు. దేశంలో స్థిరత్వం, సమగ్ర పాలన అందించి అభివృద్ధి పథంలో నడిపిస్తామని తారిక్ రహ్మాన్ ఇప్పటికే ప్రకటించారు. ఈ అధికార మార్పిడి నేపథ్యంలో, మహ్మద్ యూనస్ భవిష్యత్తుపై తీవ్రమైన చర్చ జరుగుతోంది. ఆయనకు రాజ్యాంగబద్ధమైన పదవి, ముఖ్యంగా రాష్ట్రపతి పదవి ఇవ్వాలనే డిమాండ్ సోషల్ మీడియాలో బలంగా వినిపిస్తోంది. యూనస్‌కు ఉన్న అంతర్జాతీయ ఖ్యాతిని ఉపయోగించుకుని, కొత్త ప్రభుత్వం దేశ దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. "దేశీయ వ్యవహారాలపై దృష్టి సారించే ప్రధాని, అంతర్జాతీయంగా పలుకుబడి ఉన్న రాష్ట్రపతి ఉంటే బంగ్లాదేశ్‌కు ఎంతో మేలు జరుగుతుంది" అని ప్రముఖ కాలమిస్ట్ డేవిడ్ బెర్గ్‌మాన్ వ్యాఖ్యానించారు.

ఈ ఊహాగానాలపై బీఎన్‌పీ వర్గాలు ఆచితూచి స్పందించాయి. ఎన్‌డీటీవీతో మాట్లాడుతూ తారిక్ రహ్మాన్ సన్నిహిత సలహాదారు హుమయూన్ కబీర్, "తారిక్ రహ్మాన్ సమగ్ర పాలనకు కట్టుబడి ఉన్నారు. దేశంలోని అత్యుత్తమ మేధావుల సేవలను వినియోగించుకోవాలని ఆయన భావిస్తున్నారు. యూనస్‌తో చర్చలు జరిగాయి కానీ, ఏ పదవీ ఖరారు కాలేదు. రాజకీయాల్లో ఏదీ అసాధ్యం కాదు, దేశ ప్రయోజనాల దృష్ట్యా ఉత్తమ నిర్ణయం తీసుకుంటారు" అని పేర్కొన్నారు. అయితే, ఈ ప్రచారాన్ని మహ్మద్ యూనస్ కార్యాలయం ఖండించింది. ఆయన ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఆలం మాట్లాడుతూ, "యూనస్‌కు రాజకీయాల్లోకి వచ్చే ఆసక్తి ఎంతమాత్రం లేదు. ఆయన ఏ రాజ్యాంగ పదవినీ ఆశించడం లేదు. తన పాత బాధ్యతల్లోకి తిరిగి వెళతారు. పేదరికం, నిరుద్యోగం, కర్బన ఉద్గారాలు లేని సమాజం అనే తన 'త్రీ జీరోస్' లక్ష్య సాధన కోసం పనిచేస్తారు. కొత్త సామాజిక వ్యాపారాలు ప్రారంభిస్తూ, యువతతో కలిసి పనిచేయడానికే ఆయన ప్రాధాన్యత ఇస్తారు" అని స్పష్టం చేశారు. తన పరిమిత కాలంలో దేశంలో శాంతి, స్థిరత్వం తీసుకురావడంలో యూనస్ సఫలమయ్యారని, ఇప్పుడు బాధ్యతలను కొత్త ప్రభుత్వానికి అప్పగించి రాజకీయాల నుంచి పూర్తిగా వైదొలగనున్నారని ఆయన వివరించారు. దీంతో యూనస్ రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు తెరపడినట్లయింది.

# బంగ్లా నూతన ప్రధాని ప్రమాణ స్వీకారానికి భారత్ ప్రతినిధిగా స్పీకర్ ఓం బిర్లా

- మొదటి పేజి తరువాయి

బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ కీలక కార్యక్రమంలో స్పీకర్ పాల్గొనడం ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న బలమైన, చిరకాల స్నేహానికి నిదర్శనమని విదేశాంగ శాఖ తెలిపింది. "చరిత్ర, సంస్కృతి, పరస్పర గౌరవంతో ముడిపడి ఉన్న పొరుగు దేశంగా, తారిఖ్ రెహమాన్ నాయకత్వంలో ఏర్పడుతున్న ఎన్నికైన ప్రభుత్వాన్ని భారత్ మనస్ఫూర్తిగా స్వాగతిస్తోంది. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉన్న బంగ్లాదేశ్‌కు మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది" అని ప్రకటనలో పేర్కొంది.

ఫిబ్రవరి 12న 300 స్థానాలకు గాను 299 స్థానాలకు పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఇప్పటివరకు ప్రకటించిన ఫలితాల ప్రకారం, బీఎన్‌పీ 209 సీట్లు గెలుచుకుంది. మరోవైపు, జమాత్-ఎ-ఇస్లామీ 68 స్థానాలు కైవసం చేసుకుంది. ప్రముఖ బంగ్లాదేశ్ పత్రిక 'ప్రొథోమ్ ఆలో' కథనం ప్రకారం, ఫలితాలు నిలిపివేసిన రెండు నియోజకవర్గాల్లోనూ బీఎన్‌పీ అభ్యర్థులే ఆధిక్యంలో ఉన్నారు.

ఫిబ్రవరి 17న జాతీయ సంసద్ భవన్‌లో కొత్తగా ఎన్నికైన సభ్యులతో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎ.ఎం.ఎం. నసీరుద్దీన్ ప్రమాణం చేయించనున్నారు. దాదాపు 35 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌కు ఒక పురుషుడు ప్రధానమంత్రి కానున్నారు. అయితే, గత 18 నెలల తాత్కాలిక ప్రభుత్వ హయాంలో పెరిగిన అశాంతి, తీవ్రవాదాన్ని అధిగమించడం కొత్త ప్రభుత్వానికి అతిపెద్ద సవాల్‌గా నిలవనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కోవా బన్ వ్యాపారి వలీకి అండగా ఉంటాం

- మొదటి పేజి తరువాయి

'ఫుడ్ జిహాద్' చేస్తున్నావంటూ ఆరోపణలు చేశారు. అంతేకాకుండా, అతడితో బలవంతంగా కోవా బన్ తినిపించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వీడియోపై స్పందించిన నారా లోకేశ్, తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ఒక పోస్ట్ చేశారు. "ప్రియమైన సోదరుడు వలీ గారూ, మీకు ఈ బాధ కలిగినందుకు చాలా విచారంగా ఉంది. ఇలాంటి విభజనకరమైన, మతతత్వ ప్రవర్తనకు మన తెలుగు సమాజంలో చోటు లేదు. మన సమాజం ఎల్లప్పుడూ సామరస్యం, పరస్పర గౌరవం, సోదరభావంతో నిలిచింది" అని లోకేశ్ పేర్కొన్నారు.

అంతేకాకుండా, "త్వరలో మిమ్మల్ని కలిసి మీ ఫేమస్ కోవా బన్ రుచి చూడాలని ఎదురుచూస్తున్నాను! మనమంతా కలిసి ఉందాం" అంటూ వలీకి భరోసా ఇచ్చారు. లోకేశ్ స్పందనపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమెరికాతో ట్రేడ్ డీల్:

## ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ 5 ప్రశ్నలు

- మొదటి పేజి తరువాయి

ఆదివారం సోషల్ మీడియా వేదికగా ప్రధాని నరేంద్ర మోదీకి ఐదు సూటి ప్రశ్నలు సంధించారు. ఈ వివాదాస్పద ఒప్పందంపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల జన్యుపరంగా మార్పు చేసిన (జీఎం) పంటలు, సోయా రైతులపై పడే ప్రతికూల ప్రభావాల గురించి రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రైతులకు అందుబాటులో ఉన్న రక్షణ కవచాలను కేంద్ర ప్రభుత్వం తొలగిస్తోందని ఆరోపించారు. ఈ ఒప్పందం కేవలం నేటి సమస్య కాదని, భవిష్యత్తులో భారత వ్యవసాయ వ్యవస్థపై మరో దేశానికి దీర్ఘకాలికంగా పట్టును అప్పగించడమేనని ఆయన విమర్శించారు. రైతుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ, ప్రధాని మోదీ సమాధానం చెప్పాలంటూ రాహుల్ గాంధీ ఈ ఐదు ప్రశ్నలను లేవనెత్తారు.

1. డీడీజీ (డిస్టిల్లర్స్ డ్రైడ్ గ్రెయిన్) దిగుమతి చేసుకోవడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటి? అంటే, అమెరికా జీఎం మొక్కజొన్నల నుంచి తీసిన ధాన్యాన్ని మన పశువులకు మేపడమేనా? ఇది మన పాల పరిశ్రమను అమెరికా వ్యవసాయ వ్యవస్థతో అనుసంధానం చేయదా?
2. జీఎం సోయా నూనె దిగుమతులకు అనుమతిస్తే.. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న మన సోయా రైతుల పరిస్థితి ఏంటి? మరోసారి ధరల పతనాన్ని వారు ఎలా తట్టుకుంటారు?
3. మీరు చెబుతున్న 'అదనపు ఉత్పత్తులు' జాబితాలో ఏముంటాయి? పప్పుధాన్యాలు, ఇతర సున్నితమైన పంటలను కూడా కాలక్రమేణా అమెరికా దిగుమతులకు తెరవాలనే ఒత్తిడికి ఇది సంకేతమా?
4. 'వాణిజ్యేతర అడ్డంకులు' తొలగించడం అంటే ఏమిటి? జీఎం పంటలపై భారత్ తన వైఖరిని నీరుగార్చాలా? సేకరణను బలహీనపరచాలా? లేదా భవిష్యత్తులో కనీస మద్దతు ధర, బోనస్‌లను నిర్వీర్యం చేయాలా?
5. ఒక్కసారి ఈ తలుపు తెరిస్తే, అది ఏటా మరింత పెద్దది కాకుండా ఎలా నివారిస్తాం? రైతులకు తగిన రక్షణ కవచాలు ఉంటాయా? లేక ప్రతి చర్చలోనూ మరిన్ని పంటలను బేరసారాలకు పెడతారా?

ఈ ప్రశ్నలకు జవాబులు ఇవ్వాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

# 'వికసిత్ భారత్' నిర్మాణానికి ఏపీ బడ్జెట్ పునాది

- మొదటి పేజి తరువాయి

సంపద సృష్టి, అభివృద్ధి, సంక్షేమం ఆధారంగా బడ్జెట్ రూపొందించారు. రూ.3.32 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించడం సాహసోపేతమైన చర్య. రెవెన్యూ లోటును 1.86 శాతానికి పరిమితం చేయడం ఆర్థిక క్రమశిక్షణకు నిదర్శనం. 'వికసిత్ ఏపీ' ద్వారా 'వికసిత్ భారత్' నిర్మాణానికి ఈ బడ్జెట్ పునాది వేస్తోంది" అని మాధవ్ అన్నారు.

# జనసేనకు భారీ విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్

- మొదటి పేజి తరువాయి

చేసుకుని, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసే వారిని "ఉద్యమి"గా గౌరవిస్తామని తెలిపారు. పార్టీ పోరాటానికి బలం చేకూర్చి, నవతరంలో ప్రేరణ కలిగించే వారిని "సాధక్"గా, పరోక్షంగా సమయం, ఆర్థికం, సాంకేతికం, సేవా, మేధో సహకారాలు అందించే వారిని "ప్రదాత"గా ఇకపై పిలుస్తామని పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేన పార్టీ ప్రారంభంలో 150 మందితో మొదలైందని, 2021లో మొదటి విడత సభ్యత్వంలో 90 వేలు నమోదు అయ్యాయని పవన్ తెలిపారు. గత ఎన్నికల ముందు ఆ సంఖ్య 6 లక్షలకు చేరిందని... ఎన్నికల తర్వాత 12.98 లక్షల సభ్యత్వాలు సాధించామని ఆయన గుర్తుచేశారు. చిన్న వ్యాపారులు, కూలీలు, చదువుకున్నవారు అందరూ ఈ ప్రక్రియలో భాగస్వాములయ్యారని, పార్టీ ఆశయాలకు అనుగుణంగా నడిచేవారే ముఖ్యమని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, పార్టీ అధ్యక్షుల రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గత సభ్యత్వ నమోదులో అత్యధిక సభ్యత్వాలు చేసినవారి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.

### మా డబ్బు, గిఫ్టులు మాకివ్వండి:

### ఇంటింటికి వెళ్లి అడుగుతున్న ఓడిపోయిన అభ్యర్థులు

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోయిన కొందరు అభ్యర్థులు తాము పోలింగ్‌కు ముందు పంచిన నగదు, చీరలు, ఇతర బహుమతులు ఇవ్వాలంటూ ఓటర్లను అడగటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేయడానికి డబ్బుతో పాటు ఇతర బహుమతులు పంచుతుంటారు.

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని మూడుచింతలపల్లి పొన్నాల వార్డులో ఓ అభ్యర్థి తాను పంచిన వాటిని తిరిగివ్వాలని ఓటర్లను అడుగుతున్నారు. ఎన్నికలకు ముందు తాను ఇచ్చిన మందు, చీరలు, డబ్బు తిరిగి ఇవ్వాలని ఈ వార్డులో ఓడిపోయిన ఓ అభ్యర్థి అడుగుతున్నారు. సదరు అభ్యర్థి ఇంటింటికి తిరుగుతూ తన బహుమతులు వసూలు చేసుకునే ప్రయత్నం చేయడం గమనార్హం. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లోని తొమ్మిదవ వార్డులో కూడా ఓ అభ్యర్థి తనకు ఎవరెవరు ఓటు వేశారు, ఎవరు వేయలేదో ఇంటింటికి వెళ్లి లెక్కలు వేసుకుంటున్నారు. తనకు ఓటు వేయని వారు తాను ఇచ్చిన బహుమతులను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి మున్సిపాలిటీ లోనూ ఒకటో వార్డులో ఓడిపోయిన ఒక అభ్యర్థి తాను పంచిన చీరలు, హాట్ బాక్సులు తిరిగి ఇవ్వాలని ఇంటింటికి వెళుతున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో శివ నామస్మరణతో హోరెత్తుతున్న శైవ క్షేత్రాలుం

శివనామ స్మరణ చేస్తూ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి, స్వామివారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో బారులు తీరారు. అలాగే, కాళేశ్వరంలోని ముక్తేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలంలోని భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయం, కీసర, వరంగల్‌లోని చారిత్రక శివాలయాలు భక్తజన సంద్రంగా మారాయి. 'హర హర మహాదేవ', 'శంభో శంకర' అంటూ భక్తులు చేస్తున్న జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణాలు దద్దరిల్లుతున్నాయి.

మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు వైభవంగా జరుగుతున్నాయి. రాత్రివేళ శివపార్వతుల కల్యాణ మహోత్సవాలు, జాగరణ కోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ఆర్టీసీ (టీజీఎస్ఆర్టీసీ) పలు శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ వంటి సౌకర్యాలను కల్పించారు. శివపార్వతులు ఏకమైన ఈ పవిత్రమైన రోజున ఉపవాసం ఉండి, రాత్రంతా జాగరణ చేస్తే సకల పాపాలు తొలగి పుణ్యఫలం దక్కుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

# రైతులకు పూర్తి రక్షణ... రాహుల్ గాంధీ తప్పుదోవపట్టిస్తున్నాడు

- మొదటి పేజి తరువాయి

ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంటులో నిలబడి రాహుల్ గాంధీ రైతుల ప్రయోజనాలను కాపాడతామని మాట్లాడటం నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. దేశ ప్రజలను తప్పుదోవ పట్టించడంలో కాంగ్రెస్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని, ఇప్పుడు వాణిజ్య ఒప్పందాల గురించి అబద్ధాలు ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరిగిన ప్రతి చర్చలోనూ రైతులు, పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాలకు ఎలాంటి హాని కలగకుండా సంపూర్ణ భద్రత కల్పించారని హామీ ఇచ్చారు. గత యూపీఏ ప్రభుత్వంతో పోలుస్తూ తమ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి చేసిన మేలును అమిత్ షా వివరించారు. మన్మోహన్ సింగ్ హయాంలో కేవలం రూ. 26,000 కోట్లుగా ఉన్న వ్యవసాయ బడ్జెట్, ప్రధాని మోదీ నాయకత్వంలో రూ. 1,29,000 కోట్లకు పెరిగిందని గుర్తుచేశారు. గత దశాబ్ద కాలంలో కనీస మద్దతు ధరకు ఆహార ధాన్యాల సేకరణ పదిహేను రెట్లు పెరిగిందని తెలిపారు. "70 ఏళ్లుగా కాంగ్రెస్ రుణమాఫీ గురించి మాట్లాడిందే తప్ప చేసిందేమీ లేదు. కానీ మా ప్రభుత్వం, రైతులు అప్పులపాలు కాకుండా ఉండేందుకు ఏటా రూ. 6,000 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది" అని ఆయన అన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ పాడి రంగం దెబ్బతింటుందన్న విమర్శలను కూడా ఆయన తిప్పికొట్టారు. ప్రభుత్వం పాడి ఉత్పత్తి రంగాన్ని బలహీనపరచలేదని, మరింత బలోపేతం చేసిందని స్పష్టం చేశారు. అన్ని ఒప్పందాలలోనూ పాడి రంగానికి పూర్తి రక్షణ కల్పించామని పేర్కొన్నారు. ఈ అంశంపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు రావాలంటూ రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు. బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు కూడా ఈ చర్చకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గత నెలలో భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ముగియడం, అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదరడం వంటి పరిణామాల నేపథ్యంలో అమిత్ షా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి దేవస్థానము, శ్రీమత్ బాలా త్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానములు వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన మార్కాపురం జిల్లా ఇంచార్జ్ ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు

మహా శివరాత్రి వేడుకల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర భద్రతా చర్యలు చేపట్టిన జిల్లా పోలీసులు

దేవాలయాల వద్ద ప్రత్యేక నిఘా మరియు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేస్తున్న పోలీసులు.

భక్తులు పోలీసు సిబ్బందితో సహకరిస్తూ,ఉత్సవాలను ప్రశాంత, సురక్షిత వాతావరణంలో జరుపుకోవాలి




**త్రిపురాంతకం పెన్ పవర్ ఫిబ్రవరి 15**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. త్రిపురాంతకం మండలం లోని శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి దేవస్థానం మరియు శ్రీమత్ బాలా త్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి మహోత్సవాలు, అలాగే 17.02.2026న నిర్వహించనున్న రథోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదివారం అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఆలయ పరిసరాలు, ప్రవేశ మార్గాలు, క్యూలైన్లలో ఏర్పాటు చేసిన భద్రతా మరియు బందోబస్తు చర్యలను పరిశీలించారు. అదేవిధంగా దేవాలయం మరియు రథం వద్ద ఉన్న భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. దేవాలయం వద్ద భక్తులతో ఎస్పీ మాట్లాడి ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాలను సందర్శించి, దర్శనానికి వచ్చే భక్తులు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం క్యూలైన్లను క్రమబద్ధంగా నిర్వహించాలని, ఆలయం లోపల భక్తుల ప్రవేశం మరియు బయటకు వెళ్లే మార్గాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దర్శనార్థం వచ్చే భక్తుల వాహనాలు నిలిపే పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలను క్రమపద్ధతిలో పార్క్ చేయేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా సమర్థవంతంగా క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. ప్రయాణికులు మరియు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ పటిష్టమైన బందోబస్తు నిర్వహించి, ప్రశాంత వాతావరణంలో శివరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. పూర్తి స్థాయి బందోబస్తుతో అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. మంగళవారం నిర్వహించనున్న రథోత్సవం సందర్భంగా రూట్ మ్యాప్‌ను పరిశీలించి, సిబ్బందికి కీలక సూచనలు అందజేశామని తెలిపారు. రథోత్సవం సమయంలో భక్తులు తోపులాటలకు పాల్పడకుండా, ప్రశాంత వాతావరణంలో పండుగ వేడుకలు ఘనంగా జరిగేలా అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. దేవాలయం పరిసరాలు మరియు రథోత్సవ మార్గంలో సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందుగా సంతమాగులూరు అడ్డ రోడ్డు వద్ద కోటప్పకొండకు పోయే మార్గము, ట్రాఫిక్ ను స్వయంగా పరిశీలించి, అక్కడ ఉన్న సంతమాగులూరు సిఐ కె.వెంకటరావు, ఎస్సై యం. పట్టాభిలకు పలు సూచనలు తెలియజేశారు ట్రాఫిక్ ను ట్రాఫిక్ సమస్య లేకుండా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పి యు.నాగరాజు, మార్కాపురం సిఐ సుబ్బారావు, త్రిపురాంతం సీఐ జి.అస్సాన్, త్రిపురాంతకం ఎస్సై శివబసవరాజు, కంభం ఎస్సై శివకృష్ణారెడ్డి మరియు సిబ్బంది ఉన్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# శివ నామ స్మరణతో మార్మోగిన్ శైవక్షేత్రాలు

వైభవంగా శివరాత్రి వేడుకలు, ప్రత్యేక అభిషేకాలు.

వేలాదిగా శివాలయాలకు తరలివెళ్లిన భక్తులు

గుండ్ల బ్రహేశ్వరానికిఅటవీశాఖ ప్రత్యేక అనుమతుల్తో తరలిన భక్తులు




**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 15**

గిద్దలూరు నియోజక వర్గంలో ని శైవ క్షేత్రాలకు భక్తులు వేలాదిగా తరలి వెళ్లి దేవదేవుని కి ప్రత్యేక అభిషేకాలు ,పూజలు నిర్వహించారు. గిద్దలూరు సమీపంలో ని నలమల్ల అటవీ ప్రాంతాల్లో వెలసిన శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మార్మోగాయి. పాపుల వీడు, సురబేశ్వర కోన, , సత్యవేలు రామలింగేశ్వర, రామలింగేశ్వర , ముక్తేశ్వరం , ఎగువ భైరవేశ్వర ఆలయం సోందేవుని పల్లి సిద్ధి భైరవేశ్వర స్వామి , గుండ్ల బ్రహేశ్వరం ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించి సదాశివునికి ప్రత్యేక అభిషేకాలు , అన్నాభిషేకాలు , ,అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయాలను నిర్వాహకులు భక్తులదర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నలమల్ల కీకారణ్యం లో వెలసిన గుండ్లబ్రహేశ్వరం ఆలయాన్ని భక్తులు దర్శించేందుకు అటవీశాఖ ప్రత్యేక అనుమతులు ఇవ్వటంతో భక్తులు తరలి వెళ్లారు. ఇది పులుల అభయారణ్యం కావటంతో ఈ అనుమతులు అవసరం అయ్యాయి. గిద్దలూరు పట్టణంలో ని సుప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ పాతాలనాగేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు భారీగా తరలివెళ్లారు. పాతాళ బిలంలో ఉన్న పాతాలనాగేశ్వరుని , బిలం పై తూర్పు ముఖంగా వెలసిన పార్వతి దేవి అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. ఈసందర్భంగా స్వామికి అభిషేఖం , అన్నాభిషేకాలు, అమ్మవారి కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రికి పాతాలనాగేశ్వర స్వామికి, గంగా ,పార్వతుల కల్యాణం నిర్వహించనున్నారు జెబర్దస్తూ టీమ్ తో సాంస్కృతిక కార్య క్రమాలు ఏర్పాటు చేశారు.

# నారాయణస్వామి సన్నిధిలో ఎంపీ మాగుంట




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 15**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆదివారం దేవస్థానమును సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఎంపీకి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అభిషేకం, అర్చనలు నిర్వహించగా, ఎంపీ కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య తీర్థప్రసాదాలు అందించి, స్వామివారి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారి కృపతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకు పాటి వెంకటేష్, కోయిలంపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, సంగిశెట్టి పీరయ్య , కాలువ నరసయ్య,బాలకాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రమైన పాకల

– బీచ్ ఫెస్టివల్ కు పోటెత్తిన ప్రజలు

– 2 లక్షలకు పైగా వచ్చినట్లు అంచనా

– హెలీ టూరిజం, సాంస్కృతిక కార్యక్రమాలతో హోరెత్తిన సాగర తీరం

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 15**

పాకల సముద్ర తీరం జనసంద్రంగా మారింది. రాష్ట్ర మారిటైం బోర్డు, పర్యాటక శాఖ సంయుక్తంగా ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించిన బీచ్ ఫెస్టివల్ చరిత్రలో నిలిచిపో నుంది. హెలీ టూరిజం, రేస్ బోట్ రైడింగ్, వివిధ ప్రాంతాల రుచులను తెలియజేసేలా ఫుడ్ స్టాల్స్, బీచ్ స్పోర్ట్స్, వివిధ వస్తువుల ప్రదర్శన శాలలు, వినోద కార్యక్రమాలతో పాటు సముద్ర హోరును తలదన్నేలా నిర్వహించిన సంగీత ఝరితో సాగర తీరం కిటకిటలాడింది. రెండు లక్షలకు పైగా ప్రజలు వచ్చినట్లు రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ ప్రకటించారు.

**నేడు కూడా హెలీ టూరిజం**

హెలికాప్టర్ రైడింగ్ కు ప్రజలు ఎక్కువగా మొగ్గు చూపడంతో సోమవారం కూడా హెలీ రైడింగ్ ఉంటుందని నూకసాని బాలాజీ తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాకల బీచ్ ను మరింత ఆకర్షణీయంగా తీర్చి దిద్దుతామని ప్రకటించారు.







## శివనామస్మరణతో మారుమోగిన

# త్రిపురాంతకేశ్వర క్షేత్రం

**త్రిపురాంతకం పెన్ పవర్ ఫిబ్రవరి 15**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మార్కాపురం జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ పార్వతీ త్రిపురాంబసమేతత్రిపురాంతకేశ్వర స్వామివారి,శ్రీ శ్రీమత్ బాలాత్రిపురసుందరీదేవి ఆలయాలలో మహాశివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం మహాశివరాత్రి పర్వదినము పురస్కరించుకొని ఆలయాల ప్రధానార్చకులు ధూపాటి పాలంక ప్రసాద్ శర్మ, ధూపాటి విశ్వ నారాయణ శాస్త్రి మరియు అర్చక స్వాములు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు మరియు అభిషేకములు,ప్రాతఃకాల పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు స్వామి అమ్మవారి దర్శనాన్నికల్పించారు. ఆలయాల ధర్మకర్తల మండలి చైర్మన్ మూట కట్ల శ్రీనివాస్ రెడ్డి మరియు ఆలయాల కార్యనిర్వహణ అధికారి అనిల్ కుమార్ ల ఆధ్వర్యంలో మహాశివరాత్రి మహోత్సవాముల ఏర్పాట్లను ఘనంగా చేశారు. మార్కాపురం డిఎస్పి యు. నాగరాజు పర్యవేక్షణలో త్రిపురాంతకం సీఐ అస్సాన్, త్రిపురాంతకం ఎస్సై శివ బసవరాజు లు పర్యవేక్షణలో పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి ఓం నమశ్శివాయ శివాయనమః, హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివ నామస్మరణతో ఆలయ ప్రాంగణ మంతా మారు మోగింది. దాతలు భక్తులకుశీతల పానీయాలు, మంచినీటి వసతు లు కల్పించారు.ఆలయాల పరిసర ప్రాంతాల్లోని వివిధ సామాజిక వర్గాలసత్రాల నిర్వాహకులుస్వామి అమ్మవార దర్శనానికి వచ్చిన భక్తులకు అన్న దాన సౌకర్యం కల్పించారు.వైద్య ఆరోగ్యశాఖ వారు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండాఅవసరమైన మందులను పంపిణీ చేశారు.




# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 15**

పట్టణంలోని పడమటి బలిజ పాలెం ఉన్న పడమటి ముఖ ఏకాంబరేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహా శివరాత్రి పండుగ సంధ్భంగా ఆలయంలోని మహా శివ లింగంనకు అభిషేకం నిర్వహించి స్వామి వారిని పూలతో సుందరంగా అలంకరించారు. తెలవరుజామునిచే భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శిచుకొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన వితరణ కార్యక్రమంలో న్యూ లైఫ్ , హరిణి , తులసి , లీల , ప్రణవి హాస్పిటల్స్ డాక్టర్స్ టీ. మల్లికార్జున , కె.అనిల్ కుమార్, కె. నవీన్ కుమార్, మధుసూధన్ రాజు, తిరుమలరావు పాల్గొని భక్తులకు అన్నదాన వితరణ అందిచ్చారు. సాయంత్రం పలు సాంస్కతిక కార్యక్రమాలు కొలాట్టం, పాట కచేరీ, డాన్స్ ప్రోగ్రామ్స్ ని నిర్వహించారు. లింగోద్భవ సందర్భం లో స్వామి వారికి జలాభిషేకం చేపట్టారు. భక్తుల శివ నామసమరణతో ఆలయం మారుమోగింది. భక్తులకు ఏటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు దారం రమణయ్య, దారం మాల్యాద్రి తెలియజేశారు.

# రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి



**వలేటివారిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 15**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వలేటివారిపాలెం పంచాయతీలోని శ్రీ భ్రమరాంబ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఆయనకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో పాటు ఆలయ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. బోలా శంకరుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, పార్టీ నాయకులు గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం, కాకుమాని హర్ష, పరిటాల భాస్కర్, వలేటి మధు, గుత్తా తిరపతయ్య, కొంకా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేటికొండ తాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బుర్రా



**వలేటివారిపాలెం,పెన్ పవర్ ఫిబ్రవరి 15**

అయ్యవారిపల్లి గ్రామంలో వెలసిన యున్న పాలేటి కొండతాత గుడి ని మహాశివరాత్రి పండుగ పర్వదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అయ్యవారిపల్లి గ్రామ వైయస్ఆర్ సీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు . స్వామి వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. గుడి యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యవారి పల్లి వైసీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు టెంకం ప్రసాద్, మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు అనుమోలు లక్ష్మీ నరసింహం, ఎంపీటీసీ సభ్యులు చింతలపూడి రవీంద్ర, జిల్లా రైతు వింగ్ వైస్ ప్రెసిడెంట్ కట్టా హనుమంతరావు, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇరపని అంజయ్య, పెయ్యల మల్లికార్జున, చప్పిడి రాధాకృష్ణ, మద్దులూరి వేణు, డేగా, ప్రసాద్, ముచ్చు రత్తయ్య, బచ్చు శ్రీను, డేడా శివరాం,మీసాల వెంకటేశ్వర్లు, గంగాడి వెంకట్రావు, వైయస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థి మృతికి కారణమైన నవోదయ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజయ్, వీరాస్వామి డిమాండ్ - రిమ్స్ మార్చురి వద్ద ఆందోళన - కలెక్టరేట్ వద్ద రాస్తారోకో**

**- డిఆర్ఓ ఓబులేసు హామీతో ఆందోళన విరమణ/అనంతరం వినతిపత్రం చర్చల్లో కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి సమస్యలను వివరించిన డిఆర్ఓ**

**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ ఫిబ్రవరి 15**

సింగరాయకొండ లోని చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ లో కనిగిరి పట్టణానికి చెందిన సయ్యద్ తౌషిక్ అనే విద్యార్థి 6వ తరగతి చదువుతున్నాడు. ఫిబ్రవరి 14 సాయంత్రం 5:30కి పాఠశాల ప్రిన్సిపాల్ తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ అబ్బాయి కందుకూరు హాస్పిటల్లో ఉన్నాడు అని సమాచారం ఇచ్చారు. తీరా హాస్పిటల్ కు వెళ్లగా బాత్ రూమ్ లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ.. గత సంవత్సరం 5వ తరగతిలో ఈపాఠశాలలో చేర్పించామని, సంవత్సరానికి 85,000 రూపాయలు ఫీజులు తీసుకుంటున్నారని తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న వార్డెన్ విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఆ పాఠశాల కరస్పాండెంట్ దృష్టికి మూడుసార్లు తీసుకువెళ్లిన మార్పు రాలేదన్నారు. మా బిడ్డను స్కూలు యాజమాన్యమే చంపేసి ఉరివేసుకున్నట్లుగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. 6వ తరగతి విద్యార్థికి ఆత్మహత్య చేసుకునే అంత కష్టం ఏముంటుందని పేర్కొన్నారు. యాజమాన్యంపై చర్యలు తీసుకొని మా



కొడుకు మృతికి కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ కోసం కమిటీ వేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. పాఠశాల నిబంధనల అమలుపై జిల్లా డీఈవో



ప్రత్యక్షంగా సందర్శించి నివేదిక ఇవ్వాలని, విద్యార్థి మృతికి కారణమైన వ్యక్తులపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు బంధువులతో పాటు ముస్లిం సంఘాల సమైక్యవేదిక జిల్లా నాయకులు పఠాన్ కరిముల్లా ఖాన్, షేక్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా రెండవ రోజు మెగా మెడికల్ క్యాంపు

**భక్తులకు పెద్ద సంఖ్యలో మందులు పంపిణీలి -సేవలను ప్రశంసించిన సబ్ కలెక్టర్, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిండెంట్**

**పవర్విజయవంతంగా రెండవ రోజు మెగా మెడికల్ క్యాంపు -భక్తులకు పెద్ద సంఖ్యలో మందులు పంపిణీ**

**సేవలను ప్రశంసించిన సబ్ కలెక్టర్, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిండెంట్**




**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఫిబ్రవరి 15**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నడకదారిలో దోర్నాల నుంచి శ్రీశైలం వైపు ప్రయాణించే శివభక్తుల ఆరోగ్య రక్షణ కోసం లీ ఫార్మా మరియు ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్దదోర్నాలలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతంగా కొనసాగుతోంది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సేవాస్ఫూర్తితో, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ గారి నాయకత్వంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ మెడికల్ క్యాంపు రెండో రోజు సందర్భంగా మార్కాపురం సబ్ కలెక్టర్ ఎం. శివరామిరెడ్డి, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ దాసరి బాలయ్య క్యాంపును సందర్శించారు. భక్తులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించిన వారు, ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. శివభక్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం ముందుండి సేవలందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. రెండో రోజు మెడికల్ క్యాంపులో భాగంగా మార్కాపురానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, కందుల ఓబుల్ రెడ్డి ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొని భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. భక్తులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వెళ్లే శివభక్తుల సేవే పరమోన్నతమైన సేవ అని తెలిపారు. భక్తులు ప్రయాణంలో ఎలాంటి అనారోగ్య సమస్యలకు గురికాకుండా ఉండేందుకు ఈ మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామని చెప్పారు. భక్తులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు, ఉచిత మందులు అందుబాటులో ఉంచినట్లు ఆయన వివరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సమాజ సేవకు ట్రస్ట్ కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి, పి ఏ సి సి చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి, డాక్టర్ ఎన్ వి బి ఎల్ కిరణ్ కుమార్, ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సేవా కార్యకర్తలు పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నడకదారిలో దోర్నాల నుంచి శ్రీశైలం వైపు ప్రయాణించే శివభక్తుల ఆరోగ్య రక్షణ కోసం లీ ఫార్మా మరియు ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్దదోర్నాలలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతంగా కొనసాగుతోంది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సేవాస్ఫూర్తితో, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ గారి నాయకత్వంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ మెడికల్ క్యాంపు రెండో రోజు సందర్భంగా మార్కాపురం సబ్ కలెక్టర్ ఎం. శివరామిరెడ్డి, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ దాసరి బాలయ్య క్యాంపును సందర్శించారు. భక్తులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించిన వారు, ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. శివభక్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం ముందుండి సేవలందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. రెండో రోజు మెడికల్ క్యాంపులో భాగంగా మార్కాపురానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, కందుల ఓబుల్ రెడ్డి ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొని భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. భక్తులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వెళ్లే శివభక్తుల సేవే పరమోన్నతమైన సేవ అని తెలిపారు. భక్తులు ప్రయాణంలో ఎలాంటి అనారోగ్య సమస్యలకు గురికాకుండా ఉండేందుకు ఈ మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామని చెప్పారు. భక్తులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు, ఉచిత మందులు అందుబాటులో ఉంచినట్లు ఆయన వివరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సమాజ సేవకు ట్రస్ట్ కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి, పి ఏ సి సి చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి, డాక్టర్ ఎన్ వి బి ఎల్ కిరణ్ కుమార్, ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివరాత్రి స్ఫూర్తి... స్వామివారి సేవలో సార్థకత

## మున్సిపల్ కమిషనర్ రమణబాబు

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 15**

మహాశివరాత్రి అంటే భక్తి, నియమం, జాగారం మాత్రమే కాదు… సమన్వయం, సేవా స్ఫూర్తి, ప్రజాపాలనకు పరీక్ష కూడా. గిద్దలూరులోని శ్రీ పాతల నాగేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఈసారి ఆ పరీక్షను అధికార యంత్రాంగం సమర్థంగాఎదుర్కొన్న తీరు అభినందనీయం.వేలాది మంది భక్తులు తరలివచ్చే ఈ పర్వదినం సందర్భంగా గిద్దలూరు మున్సిపల్ యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టడం విశేషం.నాలుగు షిఫ్ట్లలోవంద మందికి పైగా సిబ్బందినినియమించిపారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా, రద్దీ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించడం కమిషనర్ రమణ బాబు యొక్క ఔదార్యం. సానుకూల పరిణామం. పండుగల సందర్భంలో తరచూ కనిపించే చెత్త, నీటి కొరత, అవ్యవస్థ వంటి సమస్యలు ఈసారి గణనీయంగా తగ్గినట్లు తెలుస్తోంది.కమిషనర్ రమణబాబు స్వయంగా ఆలయాన్ని దర్శించిఏర్పాట్లను పర్యవేక్షించడం బాధ్యతాయుత పరిపాలనకు ఉదాహరణ. "భక్తుల సౌకర్యమే ప్రాధాన్యం" అనే సందేశం కేవలం మాటల్లో కాకుండా కార్యాచరణలో కనిపించాలి --- ఈసారి ఆ ప్రయత్నం జరిగిందని చెప్పవచ్చు.అయితే ఇలాంటి ఏర్పాట్లు ఒక్క పండుగకే పరిమితం కాకూడదు. ఆలయాలు, ప్రజా ప్రదేశాల వద్ద పారిశు ద్ధ్యం, త్రాగునీటి వసతి నిరంతర ప్రక్రియ కావాలి. ప్రజల సహకారం,



అధికారుల చిత్తశుద్ధి కలిసొస్తేనే శాశ్వత మార్పు సాధ్యం.శివరాత్రి ఆధ్యాత్మికత మనలోని అహంకారాన్ని దహించడమే కాకుండా, సమాజ సేవకు స్ఫూర్తి కలిగించాలి. గిద్దలూరులో కనిపించిన ఈ సేవా తత్వం నిరంతరంగా కొనసాగాలని ఆకాంక్షిద్దాం. మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబుకు భక్తులందరూ ధన్యవాదాలు తెలిపారు.

# పొదిలి శివాలయంలో అనిల్ దంపతుల ప్రత్యేక పూజలు

**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 15**

పొదిలి పట్టణంలోని పార్వతి సమేత నిర్మ మహేశ్వర స్వామి దేవాలయాన్ని రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, సురేఖ దంపతులు సందర్శించారు. ఆదివారం నాడు మహా శివరాత్రి సందర్భంగా వారు ఆలయంలో నిర్మామహేశ్వరునికి ప్రత్యేక పూజలు జరిపారు. ముందుగా అనిల్ కుమార్, సురేఖ దంపతులకు ఆలయ కమిటీ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి, ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఆలయంలో అనిల్ కుమార్ దంపతులకు ప్రత్యేక పూజల అనంతరం వేద పండితులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# పాపుల వీడు భైరవేశ్వర స్వామిని దర్శించుకున్న

## బిజెపి నాయకులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 15**

మహా శివరాత్రి పార్వదినం సందర్బంగా గిద్దలూరు సమీపంలోని నల్లమల కీకారణ్యంలో స్వయంభుగా వెలసిన పాపులవీడు భైరవేశ్వర స్వామి ని బిజెపి నాయకులు అప్పీశెట్టి ఉదయశంకర్ దర్శించుకొన్నారు. ప్రజలు సుఖ శాంతుల తో జీవించడానికి ఆ పరమేశ్వరుడు ఆశీస్సులు ప్రజలందరి పై ప్రసాధించాలని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకట రామాంజనేయులు, టి డి పి నాయకులు బత్తిన శ్రీనివాసులు, టి డి పి నాయకులు వేమూరి శ్రీనివాసులు,, శంకర్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా అప్పిశెట్టి ఉదయ్ శంకర్ మాట్లాడుతూ దేవస్థానము కు వెళ్లే రహదారి శాశ్విత నిర్మాణం జరిగితే బాగుంటుంది అభిప్రాయం పడ్డారు. ఈశ్వరుడు స్వయంబూ వెల శారని, స్వామి వారి దర్శనము తో భక్తుల కోరికలు నెరవేరుతాయని ఈప్రాంతావాసుల నమ్మకం అన్నారు, ఆలయంలో లో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు.

# రక్తదానం ప్రాణదానం

## - ఎస్ఐ సుధాకర్





**కొత్త పట్నం పెన్ పవర్ ,ఒంగోలు ఫిబ్రవరి 15**

రక్తదానం చేయటం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడిన వారు అవుతారని ప్రతి ఒక్కరు రక్తదానంపై అవగాహన చేసుకుని రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కొత్తపట్నం సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా కొత్త పట్నం మండలం మడనూరు గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి యూత్ ఫోర్స్ కమిటీ అధ్యక్షుడు మరపాలశివారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ఒంగోలు న్యూ విజన్ బ్లడ్ బ్యాంక్ వారు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో మడనూరు గ్రామానికి చెందిన యువకులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని రక్తదానం చేశారు. యువత సమాజ సేవ పట్ల చూపిన ఆసక్తి అభినందనీయం అని నిర్వాహకులు తెలిపారు. రక్తదానమే మహాభాగ్యం అనే నినాదంతో ఈ శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.

# శివనామస్మరణలతో మార్మోగిన శివాలయాలు

## భక్తులతో నిండి కళకళలాడిన శివాలయాలు.

## భక్తుల జాగరణ సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఆలయాల నిర్వాహకులు.





**కొమరోలు పెన్ పవర్ మార్చి 15**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం కొమరోలు మండలంలోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. శివాలయాల్లో పూజా కార్యక్రమాలలో పాల్గొనేందుకు భక్తులు వేలాదిగా తరలి రావడంతో ఆలయాలు భక్తులతో నిండి కలకలలాడాయి. కొమరోలు గోపానిపల్లె గ్రామాల మధ్య గల త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయం, పామూరు పల్లి బస్ స్టేజి వద్ద గల సాంబ సదాశివాలయం, కొమరోలు కు చెందిన దామెర్ల చెరువు సమీపంలో గల భైరవేశ్వర స్వామి ఆలయం, అల్లినగరం పంచాయతీలోని మధవ గ్రామ వద్ద అడవిలో వెలసిన రామలింగేశ్వర స్వామి ఆలయం, నల్లగుంట సమీపంలో వెలసిన శివాలయం, అక్కపల్లి గ్రామ సమీపంలో వెలసిన శివాలయం లలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వేలాదిగా భక్తులు తరలి వెళ్లారు. దీనితో ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. ఆలయాల్లో భక్తులు శివలింగానికి, నందీశ్వరునికి, గ్రామ దేవతలకు, నాగ దేవతలకు, ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు చేశారు. గోపానిపల్లి సమీపంలోని త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. దేవస్థాన కమిటీ అధ్యక్షులు వీరం రెడ్డి శ్రీనివాసరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఆదివారం ఉదయం ఫలహార సౌకర్యం కల్పించగా , మధ్యాహ్నం సాయంత్రం అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. ఇక మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా, భక్తులు జాగరణ చేయుటకు సాంస్కృతిక, భజన, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం ఆలయాల ప్రాంగణాలను నిర్వహించిన కోలాటాల ప్రదర్శన ఆకర్షణీయంగా మారి పలువురిని ఆకట్టుకున్నాయి. ఇక శ్రీశైలం ,మహానంది, అక్కదేవతలు ,ముక్తేశ్వరం తదితర ప్రాంతాలలోని శివాలయాలనుదర్శించుకునేందుకు భక్తులు శనివారం మధ్యాహ్నం నుంచి ప్రత్యేక వాహనాలలో తరలి వెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాలలోని దేవాలయాల్లో మహాశివరాత్రి వేడుకలను నిర్వహించారు.

## శ్రీ సిద్ధి భీరేశ్వరకోనలో బండలాగుడు పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 15**

రాచర్ల మండలం సోమీదేవిపల్లి పంచాయతీ రామాపురం గ్రామంలో శ్రీ సిద్ధి భీరేశ్వరకోన ఆలయంలో శిరారాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పూజా కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే సంప్రదాయ గ్రామీణ క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ బండ లాగుడు పోటీలను ఘనంగా ప్రారంభించారు. పోటీల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొనగా, ప్రేక్షకులు హర్షధ్వానాలతో ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువత క్రీడల్లో ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నేడు మీకోసం కార్యక్రమం రద్దు

**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ ఫిబ్రవరి 15**

ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరగవలసిన ప్రజా సమస్యల వేదిక కార్యక్రమం (పి జి ఆర్ ఎస్) తాత్కాలికంగా రద్దు చేయడమైనదని సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు. అధికారులు పాకల బీచ్ ఫెస్టివల్ లో విధుల్లో ఉండడం.. శివరాత్రి పండుగ సందర్భంగా సోమవారం ఐచ్ఛిక సెలవు కారణంగా పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని తాత్కాలిక రద్దు చేసినట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు ఈ విషయాన్ని గమనించవలసిందిగా కోరారు.

## పొదిలి శివాలయంలో మా గుంట పూజలు



**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 15**

పొదిలి పట్టణంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పార్వతి సమేత నిర్మా మహేశ్వర స్వామి దేవస్థానాన్ని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఆదివారం నాడు ఆయన నిర్మ మహేశ్వర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మహాశివరాత్రి, రథోత్సవ సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆయన అధికారులు, ఆలయ సిబ్బందిని కోరారు. మాగుంట ఆలయ సందర్శన కోసం రాగానే ఆలయ కమిటీ నిర్వాహకులు, తెలుగుదేశం నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి, ఆలయంలోనికి తీసుకొని వెళ్లారు. ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసిన వారిలో మర్రిపూడి ఎం పి పి వాకా వెంకటరెడ్డి, పాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు వై వెంకటేశ్వర రెడ్డి, తెలుగుదేశం లీగల్ సెల్ నాయకులు ఎస్ ఎం భాష, మాజీ జెడ్పిటిసి కాటూరి వెంకటనారాయణ బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి గునుపూడి భాస్కర్, పట్టణ తెలుగుదేశం మైనారిటీ విభాగపు అధ్యక్షులు షేక్ ఖాసిం, నాయకులు షేక్ మౌలాలి, షేక్ షబ్బీర్ తదితరులు ఉన్నారు.

## మా గుంటను కలసిన డాక్టర్ ఇమాంస

**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 15**

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డిని పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస కలిశారు. ఆదివారం నాడు మహాశివరాత్రి సందర్భంగా స్థానిక శివాలయం ను సందర్శిం చేందుకు విచ్చేసిన మా గుంటను డాక్టర్ ఇమాంస మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇమాంస తో పాటు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, తెలుగుదేశం యువ నాయకులు మీగడ ఈశ్వర్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు.



# మహాశివరాత్రి వేడుకల్లో అన్నదాన సత్రం, మజ్జిగ కేంద్రాల సందర్శన





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 15**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం దుగ్గిరెడ్డి సుబ్బమ్మ రెడ్ల అన్నదాన సత్రం మరియు ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాలను టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, సీనియర్ నాయకులు షేక్ నాయబ్ రసూల్ (బడే) శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి వేడుకలకు భారీగా తరలివస్తున్న భక్తులకు అన్నదానం కార్యక్రమమును ఏర్పాటుచేసిన ఆ నికాళ్ళపల్లి దాతలను అభినందించారు ఇటువంటి వంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. దుగ్గిరెడ్డి సుబ్బమ్మ రెడ్ల కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరం భక్తులకు అన్నప్రసాదం అందించడం అభినందనీయమని కొనియాడారు. అలాగే ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఉపశమనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవా కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆనికాలపల్లి సర్పంచ్ చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి, ముదుమాల నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు మరియు అన్నదాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాటల్లో మహా సంపద.. చేతల్లో పేదరికం

### బడ్జెట్‌పై మండిపడ్డ అద్దంకి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్. అశోక్ కుమార్

**అద్దంకి (ఆర్సి ఇంచార్జ్), పెన్ పవర్, ఫిబ్రవరి 15:**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ "మాటల్లో మహా సంపద.. చేతల్లో పేదరికం" అన్న చందంగా ఉందని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ అశోక్ కుమార్. చింతలపూడి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ఊదరగొట్టిన 'సూపర్ సిక్స్' హామీలను బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించి, ప్రజలను నట్టేట ముంచారని ఆయన మండిపడ్డారు. ఆదివారం ఆయన బడ్జెట్ తీరును ఎండగడుతూ మాట్లాడారు. మహిళలకు నెలకు రూ.1,500 ఇస్తామన్న 'ఆడబిడ్డ నిధి'కి బడ్జెట్‌లో చిల్లిగవ్వ కూడా కేటాయించలేదని, నిరుద్యోగులకు ఇస్తానన్న భృతికి కేటాయింపులు సున్నా అని ఎద్దేవా చేశారు. 50 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెన్షన్లు, కొత్త పెన్షన్ల ఊసే లేకపోవడం దారుణమన్నారు. కేంద్రంతో సంబంధం లేకుండా రూ.20,000 ఇస్తామని నమ్మబలికిన నేతలు, ఇప్పుడు కనీసం కేంద్రం వాటాతో కలిపి కూడా ఇచ్చే పరిస్థితిలో లేరని ఆయన దుయ్యబట్టారు. అమ్మ ఒడి, ఉచిత గ్యాస్ వంటి పథకాల్లో ప్రభుత్వం భారీగా కోతలు విధించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**సంక్షేమం కంటే వడ్డీలే ఎక్కువ..**

రాష్ట్ర బడ్జెట్ గణాంకాలను పరిశీలిస్తే.. మొత్తం బడ్జెట్‌లో సంక్షేమానికి కేటాయించింది కేవలం 17 శాతమేనని, కానీ రాష్ట్ర అప్పులకు, వడ్డీలకు కడుతున్నది 18 శాతమని అశోక్ కుమార్ లెక్కలతో సహా వివరించారు. అంటే పేదల సంక్షేమం కంటే అప్పుల వడ్డీలకే ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని దీన్ని బట్టే అర్థమవుతోందన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసే ప్రయత్నం విఫలమైందని, ఇప్పుడు వాటిని ప్రభుత్వ పరంగా ఎలా నడపాలో కూడా బడ్జెట్‌లో స్పష్టత ఇవ్వకపోవడం చింతనీయమని అన్నారు. పేదలకు ప్రాణాధారమైన ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా పథకాలను గత రెండేళ్లుగా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. అసెంబ్లీని దేవాలయంగా భావిస్తామని చెప్పే కూటమి నేతలు, అక్కడ సూపర్ సిక్స్ హామీలను విస్మరించి ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో అసెంబ్లీలో అసభ్యకర వీడియోలు పంపిన వారిని కఠినంగా శిక్షించి, సభ పరువు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ బడ్జెట్ సామాన్యుడికి చేకూరే లబ్ధి ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు.

# తిట్టినోడికేమో సెంట్రల్ జైలు... కొట్టినోడికేమో స్టేషన్ బెయిల్... ఇదా ప్రభుత్వ తీరు! -మండిపడ్డ చెవిరెడ్డి

**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 15**



తిట్టినోడికి జైలు, కొట్టినోడికి స్టేషన్ బెయిలు... ప్రభుత్వ పనితీరు ఈ విధంగా సాగుతుందని రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఆదివారం నాడు ఆయన పొదిలి శివాలయాన్ని సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పనితీరుపై విమర్శలు గుప్పించారు. ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వంలో వైకాపా నాయకులకు జైళ్లకు పంపించడమే పనిగా మారిందంటూ ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్రంలో చంద్ర బాబు నాయకత్వంలో నిరంకుశ పాలన సాగుతోందని చెవిరెడ్డి ఆక్షేపించారు. చంద్రబాబు సాగిస్తున్న అవి నీతి అక్రమ పాలనకు చరమగీతం పాడే రోజులు వస్తాయని, సరైన సమయంలో ప్రజలు చంద్రబాబు ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధి చెప్తారని చెవిరెడ్డి చెప్పారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు కూడా పాల్గొన్నారు.

## ముక్తేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వారి కుమారు





**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 15**

బేస్తవారిపేట మండలం మోక్షగుండం గ్రామంలోని శ్రీ ముక్తేశ్వర శివాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు ముత్తుముల దివ్యేష్ రెడ్డి కూడా పాల్గొని భక్తులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద మంత్రాల నడుమ జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది పూజ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే దేవాలయ నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించి, నూతన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం దేవాలయ చైర్మన్ చిలకల వరలక్ష్మి ని శాలువ పూల మాలతో ఘనంగా సన్మానించారు గ్రామ ప్రజల శ్రేయస్సు, సుభిక్షం కోసం స్వామివారి ఆశీస్సులు కోరారు చివరగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నం వడ్డించి ప్రారంభించారు దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పొదిలి శివాలయంలో ప్రత్యేక పూజలు జరిపిన బెల్లంకొండ దంపతులు



**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 15**

పొదిలి పట్టణంలోని పార్వతీ సమేత నిర్మామహేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి, ఆమె భర్త డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు దంపతులు సందర్శించారు. ఆదివారం నాడు మహాశివరాత్రి సందర్భంగా వారు నిర్మ మహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. నిర్మ మహేశ్వరుని కరుణాకటాక్షాల వల్ల ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని తాము స్వామి వారిని కోరుకున్నట్లు బెల్లంకొండ విజయలక్ష్మి, శ్రీనివాసరావు లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు.

## శ్రీ ఆనంద ఆశ్రమంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**దొనకొండ ఫిబ్రవరి 15 పెన్ పవర్**

మండల కేంద్రంలో నీ స్థానిక విరాట్ నగర్‌లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో మహాశివరాత్రి పురస్కరించుకొని ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి ఉదయం 6 గంటల నుండి పంచామృత అభిషేకాలు 9 గంటల నుండి వేద మంత్రోచ్చారణ తొ శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఉభయ దాతలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వచ్చిన భక్తులకు ఆశ్రమ ప్రధాన అర్చకులు ముని బాబు శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు తదనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న ప్రసాద వితరణ చేశారు రాత్రి లింగోద్భావకాలంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు అన్నాభిషేకం జాగరణ నిర్వహిస్తున్నట్లు శ్రీ భైరవనంద స్వామి తెలియజేశారు.

## మహాశివరాత్రి వేడుకలలో దద్దాల



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 15**

మహా శివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలం లోని పెదరాజుపాలెం గ్రామంలో కొలువైయున్న శ్రీ కూడలి సంగమేశ్వర స్వామి ఆలయం, మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం, భైరవకోన భైరవేశ్వర స్వామి ఆలయాలను కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఆలయ పూజరులు వేదఆశీర్వచనం చేసి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు పార్వతీ పరమేశ్వరుల దివ్య ఆశీర్వాదంతో నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు, మరియు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్ధించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేకల శ్రీనివాసులు, పందిల్ల నాగమణి,మితికాల గురవయ్య,మడతల కస్తూరిరెడ్డి, దుగ్గి రెడ్డి జై రెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, గుంటక తిరుపతి రెడ్డి,గంగసాని హుస్సేన్ రెడ్డి,చప్పిడి సుబ్బయ్య,కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి,ఓకె రెడ్డి, వెంకటస్వామి,జొన్నకొతల నరేష్,దద్దాల తిరుపతయ్య, చింతనబోయిన మాధవ, దర్శి నాగరాజు, నాగేశ్వరరావు, డాక్టర్ షేక్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి తౌషిక్ మృతి పై సమగ్ర విచారణ చేపట్టాలి

### ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ ఎకనామికల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు ఖాదర్ వలి

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 15**

సింగరాయకొండ లోని చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ లో 5 వ తరగతి చదువుకుంటూ హాస్టల్ లో ఉంటున్న సయ్యద్ తౌషిక్ మృతి పై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి స్కూల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుని కౌశిక్ తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ ఎకనామికల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు ఖాదర్ వలి ప్రభుత్వాన్ని కోరారు.మృతి చెందిన తౌషిక్ తల్లిదండ్రులను ఆదివారం ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ ఎకనామికల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులతో కలిసి ఆయన పరామర్శించారు.

# శ్రీ త్రిముఖ దుర్గా భర్గులేశ్వర స్వామివారిని దర్శించుకున్న దారపనేని

**పామూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 15**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మార్కాపురం జిల్లాలో ప్రసిద్ధి చెందిన పర్యాటక, మరియు పుణ్యక్షేత్రమైన భైరవకోనలో ఆదివారం శ్రీ త్రిముఖ దుర్గా భర్గులేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దారపనేని కనిగిరి నియోజకవర్గం, ఆంధ్ర రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని రైతులు సకాలంలో పంటలు పండించాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు అమరావతి అభివృద్ధిని శరవేగంగా కొనసాగిస్తున్నారని, 2026-27 బడ్జెట్లో విద్య, వైద్య, ప్రాజెక్టులు, వ్యవసాయ రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని వారికి తగినంత మనోధైర్యాన్ని కల్పించాలని స్వామివారికి ప్రార్థించారు. భవిష్యత్తు నాయకులు నారా లోకేష్ బాబు విద్యారంగంలో తెస్తున్న విప్లవాత్మకమైన విధానాలతో మేధావులు సైతం హర్షం ప్రకటిస్తున్నారని దారపనేని పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చిన గత 77 సంవత్సరాల లో ఇటువంటి బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రావటం హర్షించదగ్గ పరిణామం అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కు,



డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు , కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి దారపనేని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం నిర్వాహకులు దారపనేని చంద్రశేఖర్ కు స్వామివారి పట్టు వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో



దేవస్థాన కార్య నిర్వహణ అధికారి వంశీకృష్ణారెడ్డి, భైరవకోన దేవస్థానం చైర్మన్ ముప్పాళ్ళ శ్యామ సుందర్ రాజు, ముప్పాళ్ళ సుందర్ రాజు, ముప్పాళ్ళ చంద్రశేఖర్ రాజు, నరసరాజు, శ్రీనివాసరాజు, గుంటి మడుగు వెంకట రామరాజు, ముప్పాళ్ళ శ్రీనివాసరాజు (ఎం ఆర్) దేవస్థానం ప్రధాన అర్చకులు, దారపనేని మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా మహా శివరాత్రి వేడుకలు

### - విశేషపూజలు నిర్వహించిన మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతులు





**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 15**

మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు దంపతుల అధ్వర్యంలో ఆదివారం ఉదయం మహా శివరాత్రి సందర్భంగా శ్రీ పార్వతి సమేత శ్రీ నగరేశ్వర స్వామి వారికి మహాన్యాసక పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,మహా లింగార్చన,రుద్ర హోమం నిర్వహించి అనంతరం మహా పూర్ణాహుతి నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా హరిహర క్షేత్రం శివ నామ స్మరణతో సాక్ష్యాత్తు కైలాసాన్ని తలపించింది ఆదివారం సాయంత్రం మహా శివరాత్రి పర్వదిన సందర్భముగా శ్రీ హరిహర క్షేత్రం నందు వేంచెసి వున్న శ్రీ పార్వతీ సమేత శ్రీ నగరేశ్వర స్వామి వారికి ,శిద్దా రాఘవ రావు దంపతులు,శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు ఆలయంలో వేంచేసి వున్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దేవదేవుని వారి ఆశిస్సులు అందుకున్నారు.రాత్రి శ్రీ హరిహర క్షేత్రంలో ఆలయ అర్చకులు హరికృష్ణ శర్మ ఆధ్వర్యంలో జరిగిన గణపతి పూజ, మండపారాధన, మహన్యశక పఠనం, శతరుద్రీయ (121) రుద్రములతో సుగంధ ద్రవ్య, పంచామృత, ఫల, రస, అభిషేకములు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.రాత్రి స్వామి వారికి జ్యోతిర్లింగార్చన, లింగోద్భవం నిర్వహించారు. తదుపరి, మంగళహారతి, మంత్ర పుష్పము అత్యంత భక్తిశ్రద్ధలతో వేద పండితులు నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా క్షేత్రం లో వేంచేసి ఉన్న సకల ఆలయాలు విశేష పూలతో అలంకరించారు.ఆలయ ప్రాంగణం రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం అందచేశారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ,హరికృష్ణ శర్మ,హరి వెంకట కుమారాచార్యలు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసారు.శిద్దా కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు అందచేశారు.

### భైరవకోన ప్రత్యేక పూజలో పాల్గొన్న

# బి సి వై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 15**

మహా శివరాత్రి పండుగ సందర్భంగా మండలంలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనను భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు మార్కాపురం జిల్లా కన్వీనర్ సిరిమామిళ్ళ నరేంద్ర బాబు ఆధ్వర్యంలో ముందుగా జలపాతంను సందర్శించి,శ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారు,భర్గేశ్వర స్వామి, నాగరేశ్వర స్వామి,కాలభైరవేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ ప్రాంగణంలోని శివలింగాలను దర్శించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణతో ఆశీర్వదించి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గారు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.శ్రీ త్రిముఖ దుర్గాదేవి, భైరవేశ్వర స్వామి ఆశీస్సులతో జిల్లా మరియు నియోజకవర్గంలోని ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఇరువురు తెలిపారు.బోడె రామచంద్ర యాదవ్ నియోజకవర్గం బి. సి .వై పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుష్పగుచ్ఛం అందజేసి భారీగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కిషోర్, దొడ్డ వెంకట్ రత్నం,



నాగభూషణం, దాసరి మల్లిఖార్జున యాదవ్, నవీన్ కుమార్, ఫణింద్ర, గణేష్ యాదవ్, లీల కృష్ణ, రామకృష్ణ, వెంకట్ నారాయణ, నారాయణ స్వామి,గుంటయ్య, బుజ్జి, ఎలికా శ్రీను, అభినయ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# భైరవకోనలో మహాశివరాత్రి సందడి

### ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు



**సి.ఎస్.పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 15**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవ క్షేత్రం, పర్యాటక పుణ్యక్షేత్రమైన భైరవకోనలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. భైరవకోనలోని త్రిముఖ దుర్గాంబ సమేత భైరవేశ్వర స్వామి ఆలయాలతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న వివిధ శివలింగాలను ఆదివారం భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భైరవకోన దేవాలయ ట్రస్టు బోర్డు చైర్మన్ ముప్పాళ్ళ శ్యామ్ సుందర్ రాజు ఆధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు వడ్లమాని నారాయణచారి, ఉప్పలపాడు బూత్ కన్వీనర్ ఇండ్ల శ్రీను, తోట చిన్న తదితరులు స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు, అర్చనలు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి శైవ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన రోజు అని తెలిపారు. భైరవకోన వంటి చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన క్షేత్రంలో శివారాధన చేయడం ఎంతో పుణ్యఫలితాన్ని ఇస్తుందని అన్నారు.

## పొదిలి ఎస్ ఐను కలసిన డాక్టర్ ఇమాంస



**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 15**

పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ సూరెడ్డి రాజేష్ ను పొదిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస కలుసుకున్నారు. రాజేష్ కొత్తపట్నం మెరైన్ ఎస్ఐ గా పని చేస్తూ, బదిలీపై ఇటీవలే పొదిలికి వచ్చారు. ఈ సందర్భాన్ని పునస్కరించుకొని మార్కెట్ కమిటీ చైర్మన్ ఇమాంస ఆదివారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ముందుగా డాక్టర్ ఇమాంస ఎస్ ఐ ను శాలువా కప్పి, తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇమామ్ సా తో పాటు పలువురు తెలుగుదేశం నాయకులు కూడా పాల్గొన్నారు.

## పొదిలి శివాలయంలో చెవిరెడ్డి ప్రత్యేక పూజలు



**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 15**

పొదిలి పట్టణంలోని పార్వతీ సమేత నిర్మ మహేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సందర్శించారు. ఆదివారం నాడు మహాశివరాత్రి సందర్భంగా ఆయన నిర్మామహేశ్వరునికి ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే స్వామివారికి భాస్కర్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి తో పాటు వైకాపా నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు మస్తాన్ వలి, జాకీర్, ఎం. శ్రీనివాసరెడ్డి, జి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సి ఎస్ పురం శివాలయంలో త్రిశూల పూజ కార్యక్రమం



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 15**

మండల కేంద్రంలోని సి ఎస్ పురంలో గల కామాక్షి సమేత చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం త్రిశూల పూజా కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వేదపండితులు శ్రీకృష్ణశర్మ మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం త్రిశూల పూజ చేపట్టారు. శివనామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ప్రత్యేకంగా అలంకరించిన త్రిశూలానికి పాలు, పుష్పాలు సమర్పించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించగా, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. రాత్రి జాగరణ కార్యక్రమంలో భాగంగా భజనలు, శివకీర్తనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంధి హేమ సుందరం, ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, ఇరగని చలపతి, మన్నేపల్లి మహేంద్ర ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 15**

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్యాటక రంగంగా పేరుందిన భైరవకోన క్షేత్రం, నారాయణస్వామి దేవస్థానం శివనామస్మరణతో మార్మోగింది వివిధ ప్రాంతాల నుండి తమ సొంత వాహనాలలో తెల్లవారుజామునుండే భక్తులు అధిక సంఖ్యలో భైరవకోనను నారాయణస్వామిని సందర్శించారు భైరవకోన లోని అక్కడ జలపాతం వద్ద స్నానాలచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కాలభైరవేశ్వర స్వామిని త్రిముఖ దుర్గ అమ్మవారిని శివలింగాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ట్రస్ట్ బోర్డు చైర్మన్ శ్యాం సుందర రాజు ఈవో వంశీకృష్ణారెడ్డి లు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాటు చేశారు భక్తుల సౌకర్యార్థం కొండకింద నుండి ఆలయం వరకు ప్రైవేటు వాహనాలను ఏర్పాటు చేసి భక్తులను తరలించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉచిత మెడికల్ క్యాంపులు పులిహోర ప్యాకెట్లు అందజేశారు భక్తుల సౌకర్యార్థం కనిగిరి ఉదయగిరి బద్వేల్ తదితర డిపోల నుండి ప్రత్యేక ఆర్టీసీ సౌకర్యాలను ఏర్పాటు చేశారు అలాగే రెడ్ల సంక్షేమ సంఘం యాదవ సంక్షేమ సంఘం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు కనిగిరిడిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రతిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసి భక్తులు ఇబ్బంది పడకుండా చేశారు ఆలయ ప్రాంగణాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు జలపాతం వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు

**ప్రముఖుల పూజలు..:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఒంగోలు ఎంపీ మా గుంట శ్రీనివాస్ రెడ్డి కనిగిరి శాసనసభ్యులు ఒంగోలు టిడిపి పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ వైసీపీ నాయకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దద్దాల నారాయణ యాదవ్ తదితరులు భైరవేశ్వర స్వామి ప్రముఖ దుర్గా అమ్మవారు శివలింగాలను మిట్టపాలెం నారాయణ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు భైరవకోన క్షేత్రంలో ఆలయ పూజారులు వీరందరికీ పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ రాష్ట్ర కనీస వేతన సలమండలి సభ్యులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు జిల్లా టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి నాగిశెట్టి చెన్నమ్మ చిన్న మాలకొండయ్య సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయల నారాయణరెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారునారాయణస్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి ఈవో గిరిరాజు నరసింహ బాబు వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణలు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు హోమములు పంచామృత అభిషేకాలు నిర్వహించారు నారాయణస్వామి మూలవిరాట్ ను ప్రత్యేక పూలతో అలంకరించారు స్వామివారి పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు అలాగే పెద్దరాజుపాలెం లోని సంగమేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదిన సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు నారాయణస్వామి ఆలయం నందు రెడ్ల సంక్షేమ సంఘం కమ్మ సంక్షేమ సంఘం యాదవ సంక్షేమ సంఘం శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు అలాగే సిఎస్పురంలోని కాపు ల ఆధ్వర్యంలో కాపు సోదరులు ఉచితంగా అన్నదాన ఏర్పాటు చేశారు గణేష్ ని పల్లి లోని ఇష్టకామేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు.

## చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థాన నిర్మాణానికి రూ.50 వేలు విరాళం



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 15**

మండల కేంద్రంలోని సి ఎస్ పురం లో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన కామాక్షి సమేత చంద్రమౌళీశ్వర దేవస్థానము గుడి నిర్మాణానికి జినుగువారిపల్లి గ్రామానికి చెందిన తోట తిమ్మయ్య రూ.50,000లను విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు చేతుల మీదుగా దేవస్థాన కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మన్నేపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో దేవస్థాన అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు తోట తిమ్మయ్య ఆలయ నిర్మాణానికి సహకరించడం పట్ల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తులు అందరూ ముందుకు వచ్చి దేవస్థాన నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధి హేమ సుందరం, ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, పాలకొల్లు వెంకటరెడ్డి, రాయిని వెంకటేశ్వర్లు, పోకల మాల్యాద్రి, బోయిన మాలకొండయ్య గ్రామ పెద్దలు, దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## తిరుణాలలో తప్పిపోయిన పాపను అప్పగించిన ఏ ఎస్ఐ సంజయ్



**త్రిపురాంతకం పెన్ పవర్ ఫిబ్రవరి 15**

త్రిపురాంతకం మండలం మహాశివరాత్రి సందర్భంగా శివరాత్రి తల్లిదండ్రులతో తిరునాలకు వచ్చిన చిన్నారి తప్పిపోగా వారికి కుటుంబ సభ్యులకు నిమిషాల వ్యవధిలో అప్పగించిన త్రిపురాంతకం ఎ ఎస్సై సంజయ్. కుమార్తెను అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపిన తల్లితండ్రులు.

## నేడు పామూరులో విద్యుత్ నిలిపివేత

### విద్యుత్ శాఖ ఏఈ జిల్లాని



**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి15**

పట్టణ ప్రజలకు కరెంటు వారి విజ్ఞప్తి నేడు సోమవారం ఉదయం 8:30 నుంచి సాయంత్రం 5:30 గుంటల వరకు పట్టణంలోని విరువూరు రోడ్డు, సి యస్. పురం రోడ్డు, మరియు రాఘవేంద్ర స్కూలు బజారు కరెంట్ నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ జిల్లాని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త స్తంభాలు, లైన్ పనులు జరుగుతున్న దృష్ట్యా కరెంట్ ఆపడం జరుగుతుంది. ఈ విషయాన్ని గమనించి ప్రజలు సహకరించాలని జిలాని కోరారు.

## నారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాగుంట, ఆకుపాటి

**పామూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 15.**

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తో కలిసి శ్రీశ్రీశ్రీ మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్.



## భైరవకోనలో ప్రత్యేక పూజలు చేసిన చెవిరెడ్డి, దద్దాల, గంగసాని





**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 15**

మహా శివరాత్రి పండుగ సందర్భంగా సీయస్ పురం మండలంలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో ఆదివారం ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, పామూరు మండల అధ్యక్షుడు రంగసాని హుస్సేన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా జలపాతంను సందర్శించి,శ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారు, భర్గేశ్వర స్వామి, నాగరేశ్వర స్వామి, కాలభైరవేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని శివలింగాలను దర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణతో ఆశీర్వదించి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. శ్రీ త్రిముఖ దుర్గాదేవి, భైరవేశ్వర స్వామి ఆశీస్సులతో జిల్లా మరియు నియోజకవర్గం లోని ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వారు తెలిపారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రీనివాసులు,సిద్దు రమణారెడ్డి,దుగ్గిరెడ్డి జైరెడ్డి,దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి,మితికాల గురవయ్య,సిద్దు వెంకటరెడ్డి, మన్నేపల్లి పెద్దన్న, బత్తుల దేవరాజు, డాక్టర్ గౌస్, పులి రామచంద్రారెడ్డి, పులి సుధాకర్ రెడ్డి,మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతి రెడ్డి,గంగసాని హుస్సేన్ రెడ్డి,చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి,షేక్ చాంద్ బాష,ఓకె రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,మద్ది తిరుపతయ్య,బొర్రారాజు రమణయ్య,పులిమి ఆదినారాయణ,సారె సుధాకర్ నాయుడు, శ్యామల సాంబిరెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, వాకమల్ల రాజశేఖర్ రెడ్డి ,సైకం ఏడుకొండలు రెడ్డి, పోలక సిద్ధారెడ్డి, ముల్లంగి శ్రీహరి రెడ్డి ,అయిమొల్ల నాగమణి,జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ శ్రీనివాసులు, రామతీర్థం, సైకం సుబ్బారెడ్డి, ఉడుముల మధుసూదన్ రెడ్డి,గుడిమెట్ల నారాయణ, కుర్రా నాగరాజు, ఏలిక అచ్చయ్య, వెగ్గలం బాలబ్రహ్మ చారి, చల్లా నారాయణ యాదవ్,కోడూరి రామసుబ్బారెడ్డి, పైడాల వెంకటరెడ్డి, దేవిరెడ్డి సుబ్బారెడ్డి, సుస్మిత, మార్తల వెంకటేశ్వర్లు, మార్తల శివ కుమార్ రెడ్డి, సిగ కృష్ణారావు, గొబ్బిళ్ళ శ్రీనివాస్ యాదవ్, పలుకూరి భాస్కర్, మిట్ట రమేష్ రెడ్డి, సైకం ఏడుకొండలు రెడ్డి,కుమ్మరి కుంట రవి, పడుచూరి రమేష్ గౌడ్, శీలం సుదర్శన్, అత్యాల ఇషాక్, ఆంధ్ర వెంకటరావు, షేక్ కాలేషా, సంగటి మహేందర్ రెడ్డి, బక్క దేవదానం, బక్క భాగ్యరాజ్, బక్క జాన్సన్, మడతల శివ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమోగిన త్రిపురాంతకేశ్వర క్షేత్రం



**త్రిపురాంతకం పెన్ పవర్ ఫిబ్రవరి 15**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మార్కాపురం జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ పార్వతీ త్రిపురాంబసమేతత్రిపురాంతకేశ్వర స్వామివారి,శ్రీ శ్రీమత్ బాలాత్రిపురసుందరీదేవి ఆలయాలలో మహాశివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.



ఆదివారం మహాశివరాత్రి పర్వదినము పురస్కరించుకొని ఆలయాల ప్రధానార్చకులు ధూపాటి పాలంక ప్రసాద్ శర్మ, ధూపాటి విశ్వ నారాయణ శాస్త్రి మరియు అర్చక స్వాములు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలుమరియుఅభిషేకములు,ప్రాతఃకాల పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు స్వామి అమ్మవారి దర్శనాన్నికల్పించారు. ఆలయాల ధర్మకర్తల మండలి చైర్మన్ మూట కట్ల శ్రీనివాస్ రెడ్డి మరియు ఆలయాల కార్యనిర్వహణ అధికారి అనిల్ కుమార్ ల ఆధ్వర్యంలో మహాశివరాత్రి మహోత్సవాముల ఏర్పాట్లను ఘనంగా చేశారు. మార్కాపురం డిఎస్పి యు. నాగరాజు పర్యవేక్షణలో త్రిపురాంతకం సీఐ అస్సాన్,త్రిపురాంతకం ఎస్సై శివ బసవరాజు లు పర్యవేక్షణలో పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి ఓం నమశ్శివాయ శివాయనమః,హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివ నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మారు మోగింది. దాతలు భక్తులకుశీతల పానీయాలు,మంచినీటి వసతు లు కల్పించారు. ఆలయాల పరిసర ప్రాంతాల్లోని వివిధ సామాజిక వర్గాలసత్రాల నిర్వాహకులుస్వామి అమ్మవార దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు. వైద్య ఆరోగ్యశాఖ వారు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండాఅవసరమైన మందులను పంపిణీ చేశారు.

## బ్యాట్మెంటన్ టోర్నమెంట్ విజేతులకు బహుమతుల ప్రధానం

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 15**

కనిగిరి రాజా బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం నందు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దొడ్డ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో బ్యాట్మెంటన్ టోర్నమెంట్ విజయవంతంగా పూర్తయింది విజేతలందరికీ బహుమతులను అందచేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు మోకాళ్ళ మరియు కీళ్ల వైద్యులు డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి (పామూరు) ప్రముఖ దంత వైద్యుడు డాక్టర్ మనోజ్ కుమార్ మరియు సహకరించిన సాఫ్ట్వేర్ ఉద్యోగులకు పేరుపేరునా



నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు..

## త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయంలో చెవిరెడ్డి ప్రత్యేక పూజలు



**త్రిపురాంతకం పెన్ పవర్ ఫిబ్రవరి 15**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా త్రిపురాంతకం మండలంలో శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి శ్రీమతి బాల త్రిపుర సుందరి దేవి ఆలయాల్లో ఒంగోలు పార్లమెంట్ వైసిపి ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ మార్కాపురం నియోజవర్గం వైసిపి ఇన్చార్జ్ అన్న రాంబాబు ప్రత్యేక పూజలు చేశారు .అలాగే స్వామివారికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, హనుమాన్ రెడ్డి, మండల కన్వీనర్ పోలిరెడ్డి, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోలమారి బాలకోటి రెడ్డి, మాజీ సర్పంచ్ మురారి గాలయ్య, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వైభవంగా మహాశివరాత్రి మహోత్సవం

### పాల్గొన్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు దంపతులు





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఫిబ్రవరి 15**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక సంతపేట షిరిడి సాయిబాబా మందిరంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ప్రాంగణంలో బ్రహ్మశ్రీ దక్షిణామూర్తి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించినటువంటి ఏకాదశి రుద్రాభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, నాగ సత్యలత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ మాగుంట మాట్లాడుతూ శివతత్వం.. శివ లీలలను అవగతం చేసుకుంటే ఎన్నో గొప్ప అంశాలు మన జీవితంలో నేర్చుకోవచ్చని అన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ పరమేశ్వరుని యొక్క లీలల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తేజో జ్యోతిర్లింగ స్వరూపుడిగా అవతరించిన శివుని యొక్క తత్త్వము మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులు వేలాదిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. మందిర నిర్వాహకులు అళహరి చంచెల రావు,కమిటీ సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. సాయంత్రం జరిగిన కార్యక్రమాల్లో లింగోద్భవ కాల పూజల్లో భక్తులు వేలాదిగా పాల్గొని తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. ఈ సందర్భంగా మందిర నిర్వాహకులు అళహరి చంచల రావు మాట్లాడుతూ నేడు ఉదయం ఎనిమిది గంటలకు స్వామి వారి యాగ పూర్ణాహుతి, 10 గంటలకు పార్వతి పరమేశ్వర కళ్యాణ మహోత్సవం జరుగుతుందని భక్తులు యావన్మంది పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# టీ20 వరల్డ్ కప్: భారత్ పై టాస్ గెలిచిన పాకిస్థాన్

టీ20 వరల్డ్ కప్ లో భారత్, పాకిస్థాన్ కీలక మ్యాచ్

టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న పాకిస్థాన్

మొదట బ్యాటింగ్ చేయనున్న సూర్యకుమార్ సేన

గ్రూప్ లో అగ్రస్థానం కోసం ఇరు జట్ల మధ్య పోటీ

ఇప్పటివరకు టోర్నీలో ఆడిన రెండు మ్యాచ్ లలోనూ గెలిచిన భారత్, పాక్




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్-పాకిస్థాన్ మ్యాచ్ కు రంగం సిద్ధమైంది. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో జరుగుతున్న ఈ కీలక మ్యాచ్ లో పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ ఆఘా టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దీంతో సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా మొదట బ్యాటింగ్ చేయనుంది. విధ్వంసక ఓపెనర్ అభిషేక్ శర్మ కోలుకుని జట్టులోకి రావడం భారత్ కు శుభపరిణామం.ఈ టోర్నీలో ఇప్పటివరకు గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్ జట్లు అద్భుత ఫామ్ లో ఉన్నాయి. ఇరు జట్లూ చెరో రెండు మ్యాచ్ లు ఆడి, రెండింటిలోనూ విజయం సాధించి అపజయం ఎరుగకుండా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు గ్రూప్ టాపర్ గా నిలుస్తుంది. ప్రస్తుతం మెరుగైన రన్ రేట్ కారణంగా పాయింట్ల పట్టికలో భారత్ అగ్రస్థానంలో ఉండగా, పాకిస్థాన్ రెండో స్థానంలో కొనసాగుతోంది.ఇప్పటికే రెండు విజయాలతో మంచి ఊపు మీదున్న ఇరు జట్ల మధ్య పోరు హోరాహోరీగా సాగే అవకాశం ఉందని క్రీడా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ ఫలితంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**భారత జట్టు**

అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రింకూ సింగ్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా.

**పాకిస్థాన్ జట్టు**

సయీమ్ అయూబ్, సాహిబ్జాదా ఫర్హాన్, సల్మాన్ ఆఘా (కెప్టెన్), బాబర్ ఆజం, మహమ్మద్ నవాజ్, ఉస్మాన్ ఖాన్ (వికెట్ కీపర్), షాదాబ్ ఖాన్, ఫహీమ్ అష్రఫ్, షాహీన్ అఫ్రిది, అబ్రార్ అహ్మద్, ఉస్మాన్ తారిఖ్.

# నేపాల్‌పై గెలిచి... దర్జాగా సూపర్-8 లోకి ప్రవేశించిన వెస్టిండీస్

- **టీ20 ప్రపంచకప్‌లో నేపాల్‌పై వెస్టిండీస్ 9 వికెట్ల తేడాతో భారీ విజయం**
- **ఈ విజయంతో గ్రూప్-సి నుంచి సూపర్ 8 దశకు అర్హత సాధించిన విండీస్**
- **అజేయ హాఫ్ సెంచరీతో రాణించిన షాయ్ హోప్, హెట్‌మెయర్ మెరుపు ఇన్నింగ్స్**
- **బౌలింగ్‌లో 4 వికెట్లతో నేపాల్‌ను దెబ్బతీసిన జాసన్ హోల్డర్**
- **ఈ ఓటమితో టోర్నీ నుంచి అధికారికంగా నిష్క్రమించిన నేపాల్**



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్‌లో వెస్టిండీస్ జట్టు అద్భుత ప్రదర్శనతో సూపర్ 8 దశకు అర్హత సాధించింది. ఆదివారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన గ్రూప్-సి మ్యాచ్‌లో నేపాల్‌పై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బౌలింగ్‌లో, ఆ తర్వాత బ్యాటింగ్‌లో సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించిన కరీబియన్ జట్టు, ఈ టోర్నీలో నేపాల్ ప్రస్థానానికి ముగింపు పలికింది.టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న వెస్టిండీస్‌కు కెప్టెన్ నిర్ణయం సరైనదని బౌలర్లు నిరూపించారు. జాసన్ హోల్డర్ (4/27) అద్భుత బౌలింగ్‌తో నేపాల్ బ్యాటింగ్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, దీపేంద్ర సింగ్ ఐరీ (47 బంతుల్లో 58) ఒంటరి పోరాటం చేసి హాఫ్ సెంచరీ సాధించాడు. చివర్లో సోంపాల్ కమీ (15 బంతుల్లో 26) వేగంగా ఆడటంతో నేపాల్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 133 పరుగులు చేయగలిగింది.అనంతరం 134 పరుగుల సులభ లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్‌కు ఓపెనర్ బ్రాండన్ కింగ్ (22) మంచి ఆరంభాన్ని ఇచ్చాడు. అతను ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన షిమ్రాన్ హెట్‌మెయర్ (32 బంతుల్లో 46 నాటౌట్), మరో ఓపెనర్, కెప్టెన్ షాయ్ హోప్ (44 బంతుల్లో 61 నాటౌట్)తో కలిసి విధ్వంసం సృష్టించాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు అజేయంగా 91 పరుగులు జోడించడంతో విండీస్ కేవలం 15.2 ఓవర్లలోనే ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. విండీస్ కు ఇది వరుసగా మూడో విజయం కాగా, ఈ గెలుపుతో సూపర్ 8లో అడుగుపెట్టింది. మరోవైపు, ఆడిన మూడు మ్యాచ్ ల్లో ఓటములతో నేపాల్ టోర్నీ నుంచి అధికారికంగా నిష్క్రమించింది.

# టీ20 వరల్డ్ కప్: నమీబియాపై విజయంతో లీగ్ దశ ముగించిన అమెరికా




- **టీ20 ప్రపంచకప్‌లో నమీబియాపై 31 పరుగులతో అమెరికా విజయం**
- **తొలుత బ్యాటింగ్ చేసిన అమెరికా 20 ఓవర్లలో 199 పరుగులు**
- **అర్ధ శతకాలతో రాణించిన సంజయ్ కృష్ణమూర్తి (68లి), మోనాంక్ పటేల్ (52)**
- **ఛేదనలో 168 పరుగులకే పరిమితమైన నమీబియా**
- **నమీబియా తరపున లౌరెన్ స్టీన్‌క్యాంప్ (58) పోరాటం విఫలం**

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో భాగంగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో అమెరికా 31 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో అమెరికా బ్యాటర్లు సంజయ్ కృష్ణమూర్తి, కెప్టెన్ మోనాంక్ పటేల్ అర్ధ శతకాలతో చెలరేగడంతో తొలుత భారీ స్కోరు నమోదైంది. అనంతరం లక్ష్య ఛేదనలో నమీబియా తడబడింది.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అమెరికా, నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 199 పరుగుల భారీ స్కోరు చేసింది. కెప్టెన్ మోనాంక్ పటేల్ (30 బంతుల్లో 52) మెరుపు ఆరంభాన్ని అందించగా, చివర్లో సంజయ్ కృష్ణమూర్తి (33 బంతుల్లో 68 నాటౌట్) విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్‌లో 6 సిక్సర్లు, 4 ఫోర్లు ఉన్నాయి. వీరిద్దరి ధాటికి అమెరికా సునాయాసంగా భారీ స్కోరు చేయగలిగింది. నమీబియా బౌలర్లలో విల్లెమ్ మైబర్గ్, గెరార్డ్ ఎరాస్మస్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. 200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నమీబియా, 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 168 పరుగులకే పరిమితమైంది. ఓపెనర్ లౌరెన్ స్టీన్‌క్యాంప్ (39 బంతుల్లో 58) ఒక్కడే అర్ధ శతకంతో పోరాడాడు. మిగతా బ్యాటర్ల నుంచి ఆశించిన సహకారం లభించలేదు. అమెరికా బౌలర్లలో షాడ్లీ వాన్ షాల్క్‌విక్ రెండు వికెట్లతో రాణించగా, సౌరభ్ నేత్రావల్కర్, అలీ ఖాన్, శుభమ్ రంజానె తలో వికెట్ తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.కాగా, లీగ్ దశను అమెరికా విజయంతో ముగించింది. గ్రూప్-ఏలో ఉన్న అమెరికా మొత్తం 4 మ్యాచ్ లు ఆడి 2 విజయాలతో భారత్, పాక్ తర్వాత మూడో స్థానంలో ఉంది.

# సూపర్ స్టార్‌ని వెనక్కి నెట్టిన ఐకాన్ స్టార్!





జక్కన్న అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన -బాహుబలి- సిరీస్ తరువాత స్టార్స్ చేసే ప్రతి సినిమా లార్జెన్ దెన్ లైఫ్ మూవీగానే చేయాలని చూస్తున్నారు. అలాంటి కథలనే ఎంచుకుంటున్నారు. బడ్జెట్ విషయంలోనూ ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ప్రతీదీ భారీ స్థాయిలోనే ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. దీంతో సినిమా బడ్జెట్‌లు పతాక స్థాయికి చేరుకుంటున్నాయి. బడ్జెట్‌ని బట్టి స్టార్ల పారితోషికాలు కూడా చుక్కలని తాకుతుండటం తెలిసిందే. ఒకప్పుడు భారీ స్థాయిలో రికార్డు స్థాయి పారితోషికాలు అనేవి బాలీవుడ్ వరకే పరిమితంగా ఉండేవి. కానీ దక్షిణాదిలో పాన్ ఇండియా సినిమాల ట్రెండ్ మొదలయ్యాక అది దక్షిణాదికి కూడా పాకింది. ప్రపంచ సినిమాతో పోలిస్తే ఇండియాలోనే సినిమాల నిర్మాణం ఎక్కువ. సినిమాల హడావిడీ కూడా ఎక్కువే. బాలీవుడ్ టు టాలీవుడ్ వరకు స్టార్స్ కూడా ఎక్కువే. అయితే పాన్ ఇండియా సినిమాల ప్రవాహం పెరిగిన స్టార్స్ భారీ బ్లాక్ బస్టర్లని సొంతం చేసుకుంటున్న నేపథ్యంలో ఇండియాలో అత్యధికపారితోషికాన్ని అందుకుంటున్న టాప్ 3 స్టార్స్ ఎవరన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ జాబితాలో ఇండియా వైడ్‌గా నిలిచింది ముగ్గురు స్టార్స్. బాలీవుడ్ హీరో షారుక్ ఖాన్. టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ సూపర్‌స్టార్ రజనీకాంత్. అత్యధిక పారితోషికాన్ని తీసుకుంటూ షారుక్ ఖాన్ మొదటి స్థానంలో నిలిచాడు. రెండవ స్థానంలో రజనీకాంత్‌ని వెనక్కి నెట్టి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నిలవడం గమనార్హం. మూడవ స్థానంలో సూపర్ స్టార్ రజనీకాంత్ నిలిచారు. పారితోషికం విషయంలో ఫార్మాట్‌ని మార్చిన ఈ స్టార్స్ ఇప్పుడు సినిమా లాభాల్లో వాటాలని పారితోషికాలుగా డిమాండ్ చేస్తుండటం తెలిసిందే. బాలీవుడ్ బాక్సాఫీస్ బాద్‌షాగా పేరు తెచ్చుకున్న షారుక్ ఖాన్ వరుస ఫ్లాపుల తరువాత -పఠాన్-తో మళ్లీ ట్రాక్‌లోకి రావడం తెలిసిందే. ఈ సినిమా లాభాల్లో తన వాటా కింద షారుక్ రూ.350 కోట్లు తీసుకున్నాడు. ఇండియన్ సినిమాల్లో ఓ మీరో ఇంత పెద్ద మొత్తంలో పారితోషికంగా తీసుకోవడం ఇదే ఫస్ట్ టైమ్. ఇంత మొత్తం దక్కించుకోవడంతో షారుక్ ఇండియన్ హీరోల్లో అత్యధిక మొత్తం అందుకుంటున్న హీరోగా మొదటి స్థానంలో నిలిచాడు. ఆ తరువాత స్థానంలో బన్నీ వచ్చి చేరాడు. పుష్ప, పుష్ప 2 సినిమాలతో బ్లాక్‌బస్టర్ హిట్‌లని సొంతం చేసుకున్న బన్నీ రూ.300 కోట్లు డిమాండ్ చేస్తున్నాడు. ఈ జాబితాలో సూపర్‌స్టార్ రజనీకాంత్ మూడవ స్థానంలో నిలుస్తున్నారు. నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్షన్‌లో రజనీ నటించిన మూవీ -జైలర్-. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సొంతం చేసుకుని రజనీ కెరీర్‌లోనే రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టింది. ఈ సినిమా నుంచే రజనీ రూ.200 కోట్లకు మించి ఒక్కో సినిమాకు డిమాండ్‌చేస్తున్నారట. అయితే ప్రస్తుతం చేస్తున్న 174వ ప్రాజెక్ట్‌కు మాత్రం ఆ మొత్తాన్ని పెంచేశారని, రూ.225 కోట్లు ఈ ప్రాజెక్ట్‌కు తీసుకుంటున్నారని తెలిసింది. రానున్న రోజుల్లో ఈ జాబితాలోకి మహేష్ వచ్చి చేరతాడా?.. లేక ఎన్టీఆర్, రామ్ చరణ్‌లు చేరతారా అన్నది వేచి చూడాల్సిందే.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com